## సహజ మరణానికి రూ.10 లక్షల బీమా...
## సింగరేణి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఒప్పందం





జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

# ఆదిలాబాద్
## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం 24 ఏప్రిల్ 2026 పేజీలు : 8





## ఉధృతం అవుతున్న
# ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె

తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్న ప్రయాణికులు

బస్సులు కోసం బారులు తీరుతున్న జనం

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వివిధ పార్టీ ల నాయకుల డిమాండ్

సమస్యలు వెంటనే పరిష్క రించాలి

అదిలాబాదులో ఆర్టీసీ కార్మికు ల ఆందోళన

రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మి కులు, ఉద్యోగులు ఎదుర్కొం టున్న సమస్యలను తక్షనమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మె రెండవ రోజుకు చే రుకుంది దీంతో ప్రయాణికులు ప్రజలు అనేక ఇక్కట్లకు గుర వుతున్నారు. తమ సమస్య లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని ఆర్టీసీ కార్మి కులు హెచ్చరించడంతో ప్రజలు,ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.









## ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా నాలుగో స్థంభము

ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారనే విషయం వాస్తవం

మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



## మంత్రి తుమ్మల నాగేశ్వర రావును కలిసిన సోయం బాపూరావు

జొన్నల కొనుగోలు ప్రారంభిం చాలని వినతి

ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 23, (ప్రజా జ్యోతి)



రాష్ట్ర వ్యవసాయ, మార్కెటిం గ్, సహకార శాఖ మంత్రి తు మ్మల నాగేశ్వరరావును మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమి తి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు గురువారం హైద రాబాద్‌లోని ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలి శారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని రైతాంగ సమస్య లు, గిరిజన ప్రాంతాల అభివృ ద్ధిపై మంత్రితో సుదీర్ఘంగా చ ర్చించారు.ఈ సందర్భంగా సో యం బాపూరావు మాట్లాడు తూ రాష్ట్ర వ్యాప్తంగా జొన్నల కొనుగోలు ప్రక్రియను తక్షణమే ప్రారంభించి రైతులకు అండ గా నిలవాలని మంత్రిని కోరా రు. ముఖ్యంగా వెనుకబడిన బోథ్ నియోజకవర్గంలో ఆది వాసీల జనాభా అధికంగా ఉం దని, ఆ ప్రాంత అభివృద్ధికి ప్ర త్యేక నిధులు కేటాయించాల్సి న అవసరం ఉందని విన్నవిం చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, అకాల వర్షాలు, ఇతర సమ స్యలతో నష్టపోయిన రైతుల ను ఆదుకోవాలని కోరారు. సోయం బాపూరావు విజ్ఞప్తిపై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సానుకూలంగా స్పం దించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా జొన్నల కొనుగో లుపై తగిన చర్యలు తీసుకుం టామని, గిరిజన ప్రాంతాల అ భివృద్ధికి నిధుల మంజూరుపై హామీ ఇచ్చారని బాపూరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భో జారెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ హామీలు నెరవేర్చాలి

**రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**



**మంచిర్యాల, 23, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు గత రెండు రోజులుగా చేపట్టిన ఆందోళనకు మద్దతుగా గురువారం మంచిర్యాల డిపోలో ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీజేపీ కార్మికుల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న రెండు పీఆర్సీలను వెంటనే అమలు చేయాలని, అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన ఇతర హామీలను కూడా ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమిరిశెట్టి రాజ్‌కుమార్, కార్పొరేటర్ కస్తూరి నాగరాజు, కర్రె లచ్చన్న, మెరెడికొండ శ్రీనివాస్, అశోక్, పవన్, మణికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా నాలుగో స్థంభము

**ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారనే విషయం వాస్తవం**

**మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**



**మంచిర్యాల, 23, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా నాలుగో స్థంభమని, ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు పలు ఇబ్బంది లను ఎదుర్కొంటున్నారనే విషయం వాస్తవమని గనులు, కార్మిక ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో గురువారం నిర్వహించిన నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా జాతీయ కార్యవర్గ సమావేశాలలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. దేశంలోని 26 రాష్ట్రాల నుంచి హాజరైన మీడియా ప్రతినిధులతో రెండు రోజుల పాటు జరుగుతున్న ఈ సమ్మిట్‌లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై విస్తృతంగా చర్చలు జరిగాయని తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై ఇలాంటి సమావేశాలు జరగడం శుభపరిణామమని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశానికి తనను ఆహ్వానించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి, అర్హులైన జర్నలిస్టులందరికీ త్వరలో తెలంగాణ ప్రభుత్వం అక్రిడేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో జర్నలిస్టులకు మరిన్ని సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టులు సమాజాన్ని చైతన్య పరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి తెలిపారు. వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ జాతీయ స్థాయి సమావేశానికి హైదరాబాద్ వేదిక కావడం గర్వకారణమని మంత్రి తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**జన్నారం, ఏప్రిల్23(ప్రజాజ్యోతి)** జన్నారం మండలంలోని దేవుని గూడ రైతు వేదిక వద్ద ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని గురువారం గ్రామ సర్పంచ్ రామ్ టెంకి రాజేష్, జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గశీ లక్ష్మీ నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కల్లెం శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మోహన్ రెడ్డి, ఐకెపి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో పరిస్థితులు క్షీణిస్తున్నాయి

**మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**



**మంచిర్యాల, 23, ఏప్రిల్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆధ్వర్యంలో గురువారం ఎల్ఐసి కాలనీలోని ఆయన నివాసంలో పాత్రికేయుల సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివాకర్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో పరిస్థితులు క్షీణిస్తున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, కేసీఆర్ హయాంలో 36 లక్షల పింఛనులు వస్తే ప్రస్తుతం కేవలం 4 లక్షలకే పరిమితమవుతున్నాయని, ఇది ప్రజల తీర్పుని సూచిస్తోందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని తీవ్రంగా ఖండించిన ఆయన, గతంలో మే 30 నాటికి నిండుకుండలా ఉండే ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రస్తుతం ఎడారిని తలపిస్తోందని విమర్శించారు. ఇది రైతుల జీవితాలతో చెలగాట మాడటమేనని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ ప్రాజెక్టును వరప్రదాయినిగా అభివృద్ధి చేసినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం దానిని నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజా గ్రాఫ్‌లో ఆ పార్టీ అట్టర్ ఫ్లాప్ అయిందని అన్నారు. రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తీవ్ర పరిణామా లు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మినందుకు చింతిస్తున్నారని, ప్రభుత్వ పనితీరుపై తీవ్ర అసంతృప్తి నెలకొందని ఆయన తెలిపారు.

## సరదా ఈత ప్రమాదంగా మారొద్దు జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ హెచ్చరిక



**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ ఏప్రిల్ 23** జిల్లాలో రేపటి నుంచి వేసవి సెలవులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పిల్లల భద్రతపై జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. సరదా కోసం ఈతకు వెళ్లే పిల్లలు జాగ్రత్తలు పాటించకపోతే ప్రమాదాలు సంభవించే అవకాశముందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నీటి లోతు తెలియక చెరువులు, బావులు, కాలువల్లోకి వెళ్లడం వల్ల జారి పడే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని, ఈత నేర్పించాలనుకుంటే తప్పనిసరిగా పెద్దల పర్యవేక్షణలోనే నేర్పించాలని సూచించారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని ఎస్పీ పేర్కొన్నారు. గ్రామాల్లోని బావులు, చెరువుల వద్ద భద్రతా నియమాలు పాటించడం ద్వారా ఇలాంటి ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు. అదేవిధంగా, పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు, గ్రామస్తులు సమష్టిగా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచి చదువు, ఇతర సానుకూల కార్యకలాపాలపై దృష్టి పెట్టేలా చూడాలని సూచించారు. ఇక అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో వివిధ పనుల నిమిత్తం బయటికి వెళ్లే ప్రజలు కూడా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైతేనే బయటకు వెళ్లాలని ఎస్పీ నితిక పంత్ సూచించారు.

## డాక్టర్ సెల్ జిల్లా చైర్మన్‌గా డా. చందన సుధాకర్ నియామకం



**మంచిర్యాల, 23, ఏప్రిల్ (ప్రజా జ్యోతి ప్రతినిధి):** డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ విభాగం, డీసీసీ మంచిర్యాల జిల్లా చైర్మన్‌గా డా. ఆర్. చందన సుధాకర్ నియమితులయ్యారు. రాష్ట్ర డాక్టర్ సెల్ చైర్మన్ డా. ఎం. రాజీవ్, వైస్ చైర్మన్ డా. అభిషేక్ చేతుల మీదుగా ఆమె నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా డా. చందన సుధాకర్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ, గౌరవ టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ డాక్టర్ సెల్ రాష్ట్ర చైర్మన్ డా. ఎం. రాజీవ్, మంత్రి చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమసాగర్ రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, మంచిర్యాల డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతను గౌరవంగా భావిస్తూ జిల్లాలో ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి, అందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా పేదలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తానని చెప్పారు. అలాగే ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానన్నారు. ప్రజా సేవలో ముందుండి పనిచేస్తానని ఆమె తెలిపారు.

# ప్రజా జ్యోతి'తో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. అన్వేష్ ఇంటర్వ్యూ విశేషాలు

## ఎర్లీ బర్డ్ స్కీమ్‌కు స్పందన పెరుగుతోంది... ఆదాయంపై ఆశలు, అభివృద్ధిపై కమిషనర్ స్పష్టత

**మంచిర్యాల,23, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్నుపై అమలు చేస్తున్న 'ఎర్లీ బర్డ్ స్కీమ్'కు గడువు ముగియ డానికి ఇంకా కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఈ నేపథ్యంలో పన్ను వసూళ్లు, బడ్జెట్ లక్ష్యాలు, అభివృద్ధి పనులపై మున్సిపల్ కమిషనర్ జి. అన్వేష్‌ను 'ప్రజా జ్యోతి' ఇంటర్వ్యూ చేయగా పలు కీలక అంశాలు వెల్లడించారు.




**ప్రజా జ్యోతి:** ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ఎర్లీ బర్డ్ స్కీమ్‌పై పౌరుల స్పందన ఎలా ఉంది? ఏమైనా పురోగతి ఉన్నదా?

**కమిషనర్ జి.అన్వేష్:** రాష్ట్రవ్యాప్తంగా 163 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఉన్నప్పటికీ అభివృద్ధి తదితర అంశాల్లో మంచిర్యాల టాప్ టెన్‌లో నిలిచింది. ఎర్లీ బర్డ్ స్కీమ్ కింద ఈ నెలలోనే రూ.2 కోట్ల 30 లక్షల వసూళ్లు సాధించాం. ఈ స్కీమ్ కింద పాత బకాయిలు ఉండవు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నుల వసూళ్లే జరుగుతున్నాయి.

**ప్రజా జ్యోతి:** 2026-27 బడ్జెట్ రూ.77 కోట్లుగా అంచనా వేశారు. అందులో ఆస్తి పన్నుతో పాటు ఇతర వనరుల నుంచి వసూళ్లు ఎలా ఉన్నాయి?

**కమిషనర్ జి. అన్వేష్:** ఆస్తి పన్ను లక్ష్యం రూ.30 కోట్లుగా ఉండగా, ఇప్పటివరకు రూ.19 కోట్ల వసూళ్లు సాధించాం.

**ప్రజా జ్యోతి:** నీటి పన్నుల పరిస్థితి ఏమిటి? ఎంత మేర వసూళ్లు అయ్యాయి?

**కమిషనర్ జి. అన్వేష్:** గత నెల వరకు సుమారు 40 శాతం నీటి పన్నులు వసూలయ్యాయి. ఈసారి ఎర్లీ బర్డ్ స్కీమ్ కింద ఆస్తిపన్ను చెల్లించే వారు నీటి పన్నులు కూడా చెల్లిస్తున్నారు. అయితే నీటి పన్నుకు ఎలాంటి రాయితీ ఉండదు.

**ప్రజా జ్యోతి:** ఆస్తి పన్ను చెల్లించేందుకు ఆన్‌లైన్ సౌకర్యం ఉంది. నీటి పన్నులకు కూడా ఆన్‌లైన్ సౌకర్యం ఎప్పుడు అందుబాటులోకి వస్తుంది? మొత్తం కనెక్షన్లు ఎన్ని ఉన్నాయి?

**కమిషనర్ జి. అన్వేష్:** ఇప్పటివరకు 5 వేల నీటి పన్నుదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశాం. మొత్తం 40 వేల కనెక్షన్లు ఉన్నాయి. మిగతా వాటిని కూడా దశలవారీగా ఆన్‌లైన్‌లోకి తీసుకువచ్చి, పౌరులు నీటి పన్నులు కూడా ఆన్‌లైన్‌లో చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నాం.

**ప్రజా జ్యోతి:** పట్టణంలో కొన్ని వెంచర్ల విషయంలో ఆరోపణలు వస్తున్నాయి. మీరు ఏం చర్యలు తీసుకుంటున్నారు?

**కమిషనర్ జి. అన్వేష్:** లేఅవుట్లు ఎప్పుడు ఆమోదం పొందాయో పరిశీలిస్తున్నాం. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వాటిని సమగ్రంగా పరిశీలించి తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాం.

**ప్రజా జ్యోతి:** 58వ డివిజన్‌లో మార్కెట్ ఏరియాలో చేపట్టిన సుందరీకరణ పనులపై వ్యాపారస్తులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని విమర్శలు వస్తున్నాయి. పనులు ఎప్పటికి పూర్తవుతాయి?

**కమిషనర్ జి. అన్వేష్:** అలాంటి సమస్యలు లేవు. వ్యాపారస్తులు, ప్రజలు కూడా అభివృద్ధి పనులకు సహకరిస్తున్నారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేదు. పూర్తి స్థాయిలో పనులు ముగియ డానికి సుమారు 5 నుంచి 6 నెలలు పట్టవచ్చు. నగరాన్ని ఆధునికంగా తీర్చిదిద్దే క్రమంలో విద్యుత్, డ్రైనేజీ, నీటి సరఫరా వ్యవస్థలను అండర్‌గ్రౌండ్‌లో ఏర్పాటు చేస్తున్నాం.మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే, మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ల సహకారంతో మంచిర్యాల కార్పొరేషన్‌ను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామని కమిషనర్ జి. అన్వేష్ తెలిపారు.

# బెండరా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**-- విద్యార్థులకు మంచి అవకాశమని ప్రిన్సిపాల్ పిలుపు**

**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ ఏప్రిల్ 23** వాంకిడి మండలం బెండరా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైంది. ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. కనకయ్య వెల్లడించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దోస్త్ (ఊూ) ఆన్‌లైన్ విధానం ద్వారా అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉన్నత విద్యను కొనసాగించడానికి ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు తమ సమీపంలోనే ఉన్న ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరి, తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను పొంద వచ్చని ఆయన వివరించారు. విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు దోస్త్ అడ్మిషన్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి, సమయానికి నమోదు చేసుకుని తమకు నచ్చిన కోర్సులను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కళాశాలలో అందుబాటులో ఉన్న వివిధ డిగ్రీ కోర్సులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, సదుపాయా లు విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. అడ్మిషన్లపై అవగాహన పెంచేందు కు కళాశాల యాజమాన్యం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈరోజు అడ్మిషన్ పోస్టర్‌ను అధికారికంగా విడుదల చేసి, పరిసర గ్రామాల్లో ప్రచారం ప్రారంభించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ దోస్త్ కన్వీనర్ పి. స్వామి, అసిస్టెంట్ ప్రొఫెసర్ దేవేందర్, బోటనీ విభాగాధిపతి సంధ్య రాణి, ఇతర అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. మొత్తానికి, బెండరా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల ప్రారంభం ప్రాంతీయ విద్యార్థులకు ఒక మంచి అవకాశం కాగా, దీనిని అంద రూ ఉపయోగించుకోవాలని కళాశాల యాజమాన్యం కోరింది.



## పద్మావతి ఖనిలో కార్మికుల గేట్ మీటింగ్ సంఘం డిమాండ్లకు మద్దతు



**మంచిర్యాల, 23, ఏప్రిల్ (ప్రజాజ్యోతి):** కొత్తగూడెం ప్రాంతం లోని పద్మావతి ఖని వద్ద గురువారం నిర్వహించిన గేట్ మీటింగ్ లో, ధారావత్ నాగేశ్వరరావు అధ్యక్షతన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్--బీఎంఎస్) నాయకులు కార్మికుల తో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సంఘం కార్యదర్శి పి. మాధవ నాయక్, యూనియన్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.ఎస్. పవన్ కుమార్ మాట్లాడుతూ, పలు ముఖ్య అంశాలను ప్రస్తావించారు. స్టాండర్డైజేషన్ కమిటీ విషయాలు, 12వ వేతన సవరణ కమిటీ (జేబీసీసీఐ) ఏర్పాటు, సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్‌కో, జెన్‌కో నుంచి రావాల్సిన సుమారు 50 వేల కోట్ల బకాయిల సమస్య, అలాగే కార్పొరేట్ మెడికల్ బోర్డు పునరుద్ధరణ వంటి కీలక అంశాలపై వారు వివరించారు.ఈ గేట్ మీటింగ్‌లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘం డిమాండ్ల కు తమ పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్. పవన్ కుమార్, లట్టి జగన్మోహన్, జి. వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, మొగిలిపాక రవి, జి. గోపికృష్ణ, బి. రాజేష్, రంజిత్, ఆత్రేయ, ఎం. సుధాకర్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసాధ్యమైన పనిని సాధించడానికి నిదర్శనం "భగీరథుడు"

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల, 23, ఏప్రిల్ ( ప్రజా జ్యోతి ):** నిరంతర ప్రయ త్నం, అంకితభావం ఉంటే అసాధ్యమైన పనిని సాధించవచ్చు అని చూపిన మహనీ యుడు భగీరథుడు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కష్టతరమైన పనిని సాధించడానికి భగీరథ మహర్షిని స్ఫూర్తిగా చూపిస్తామని, తరాలు మారిన భగీరథుడు సాధించిన విజయాన్ని స్మరిస్తూ ఉంటామని తెలిపారు. తలపెట్టిన పనిని పూర్తి చేసే వరకు ఎంత కాలమైనా అంకితభావంతో ప్రయత్నించాలని, భగీరథుడు ఆచరించి చూపారని తెలిపారు. మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడంలో భాగంగా ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీని ఉగ్రవాది అన్నందుకు మల్లికార్జున ఖర్గే వెంటనే క్షమాపణలు చెప్పాలి

**నిరసనగా మంచిర్యాలలో దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ నాయకులు**



**మంచిర్యాల, 23, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల ఐబి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ గర్మిళ్ల జోన్ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజు కుమార్ మాట్లాడుతూ, ప్రపంచ దేశాలు ఒకవైపు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ భారతదేశం అగ్రగామిగా ఎదుగుతున్న వేళ, దీనిని ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రెస్‌మీట్‌లో ప్రధాని మోదీని "ఉగ్రవాది"గా అభివర్ణించడం తీవ్రంగా ఖండనీయమని అన్నారు. ప్రధానిని విమర్శించడం అంటే దేశ ప్రజలను అవమానించి నట్లేనని ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ వెంటనే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. దేశ ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీని పలుమార్లు తిరస్కరించినా, ఆ పార్టీ నాయకత్వంలో మార్పు కనిపించడంలేదని విమర్శించారు. బీజేపీపై మరియు ప్రధాని మోదీపై ఎంత విమర్శలు చేసినా ప్రజల మద్దతు మరింత పెరుగుతుందని అన్నారు. అలాగే 1975లో అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) సమయంలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను దేశ ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదని గుర్తుచేశారు. భవిష్యత్తులో ప్రధాని నరేంద్ర మోదీపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని, ప్రజలు ఎన్నికల ద్వారా తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ జోన్ అధ్యక్షుడు కుర్రే చక్రవర్తి, 12వ డివిజన్ కార్పొరేటర్ నాగరాజు, నాయకులు పల్లి రాకేష్, కర్రే లచ్చన్న, రెడ్డిమల్ల అశోక్, మొరడికొండ శ్రీనివాస్, పచ్చ వెంకటేశ్వర్లు, రౌతు వెంకటేశం, మీనా సూరి, కావేటి మనీష్, రవీందర్ యాదవ్, మణికంఠ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సహజ మరణానికి రూ.10 లక్షల బీమా... సింగరేణి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఒప్పందం

**40 వేల మంది ఉద్యోగులకు గ్రూప్ టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రయోజనం**

**పింఛనుదారులకు 70 ఏళ్ల వరకు రూ.30 లక్షల ప్రమాద బీమా**



**మంచిర్యాల, 23 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**సింగరేణి సంస్థ కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా మరో కీలక బీమా పథకాన్ని అమలు లోకి తీసుకువచ్చింది. ఈ మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో గురువారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జీతభత్యాల ఖాతా కలిగిన సింగరేణి ఉద్యోగులకు సహజ మరణం జరిగినా గ్రూప్ టర్మ్ జీవిత బీమా పథకం కింద 10 లక్షల బీమా సొమ్ము అందించ నున్నారు. ఇప్పటివరకు ప్రమాద మరణాలకు మాత్రమే అమలులో ఉన్న బీమా పథకాన్ని విస్తరించి, సహజ మరణాలకు కూడా వర్తింప జేయడం విశేషం. సింగరేణి సంస్థ చైర్మన్ మరియు వ్యవస్థాపక నిర్వాహక అధికారి డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి మార్గదర్శకత్వంలో, డైరెక్టర్ (పర్సనల్ మరియు ఫైనాన్స్) గౌతమ్ పోట్రు చొరవతో ఈ ఒప్పందం సాధ్యమైంది. ఈ ఒప్పంద కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్ మరియు ప్రాజెక్ట్స్) కె. వెంకటేశ్వర్లు సమక్షంలో సింగరేణి తరఫున జనరల్ మేనేజర్ (పర్సనల్) కిరణ్ కుమార్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరఫున డిప్యూటీ జనరల్ మేనేజర్ నీలాక్షి సింగ్ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో సుమారు 40 వేల మంది ఉద్యోగుల్లో ఎక్కువ మంది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఖాతాలు కలిగి ఉన్నారని, జీతభత్యాల ఖాతాలు ఉన్న వారికి ప్రమాద బీమాతో పాటు సహజ మరణ బీమా కూడా వర్తిస్తుందని తెలిపారు. ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే సంస్థ లక్ష్యమన్నారు. డైరెక్టర్ (ప్లానింగ్ మరియు ప్రాజెక్ట్స్) కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, 2021-22 సంవత్సరం నుండి అమలులో ఉన్న ప్రమాద బీమా పథకాన్ని గత ఏడాది 1 కోట్లకు పెంచినట్లు తెలిపారు. ఇప్పటివరకు వివిధ ప్రమాదాల్లో మృతి చెందిన 50 మంది ఉద్యోగులకు 30 కోట్ల బీమా సొమ్ము చెల్లించి నట్లు వివరించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ నీలాక్షి సింగ్ మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో కూడా కార్మికుల సౌకర్యార్థం బ్యాంకు శాఖలు మరియు ఏటీఎంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్పొరేట్ జీతభత్యాల ఖాతాదారుల కుటుంబాలకు రూ.8,906 ప్రీమియంతో రూ.50 లక్షల ఆరోగ్య బీమా పథకాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈ ఒప్పందం ప్రకారం: ప్రమాద మరణం, సంపూర్ణ లేదా పాక్షిక అంగవైకల్యానికి రూ.1 కోటి బీమా సొమ్ము, రిటైర్డ్ కార్మికులకు 70 సంవత్సరాల వరకు రూ.30 లక్షల ప్రమాద బీమా, పిల్లల చదువు కొనసాగించడానికి అబ్బాయికి రూ.8 లక్షలు, అమ్మాయికి రూ.10 లక్షలు, వివాహ సహాయం కోసం గరిష్టంగా ఇద్దరికి కలిపి రూ.10 లక్షలు, ప్రమాదాల్లో గాయపడిన వారికి ప్లాస్టిక్ సర్జరీ కోసం రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించనున్నారు. ఇతర బ్యాంకుల ఏటీఎంలలో కూడా ఉచిత లావాదేవీలు నిర్వహించుకునే సౌకర్యం సహా పలు ప్రయోజనాలు ఈ ఒప్పందంలో పొందు పరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులకు భరోసా బీమా

**సహజ మరణానికీ రూ.10 లక్షలు**

**ఎస్‌బీఐతో సింగరేణి ఒప్పందం**



**జైపూర్ ఏప్రిల్ 23:** ప్రజా జ్యోతి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా మరో కీలక నిర్ణయం తీసుకుంది, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో గురువారం హైదరాబాద్‌లో ఒప్పందం కుదుర్చుకుని గ్రూప్ టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా ఎస్‌బీఐలో శాలరీ ఖాతాలు ఉన్న సింగరేణి ఉద్యోగులకు ఇకపై సహజ మరణం జరిగినా రూ.10 లక్షల బీమా చెల్లించనున్నారు. ఇప్పటికే ప్రమాద మరణాలకు అమలులో ఉన్న రూ.1 కోటి బీమా పథకం కొనసాగుతూనే ఉంటుంది. సుమారు 40 వేల మంది ఉద్యోగులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారు. అలాగే పింఛనుదారులకు 70 ఏళ్ల వయస్సు వరకు రూ.30 లక్షల ప్రమాద బీమా వర్తించనుంది. కుటుంబాలకు అదనపు రక్షణ కార్పొరేట్ శాలరీ ఖాతా ఉన్న ఉద్యోగుల కుటుంబ సభ్యులకు రూ.8,906 ప్రీమియంతో భార్యాభర్తలు, ఇద్దరు పిల్లలకు కలిపి రూ.50 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం అందించనున్నట్లు ఎస్‌బీఐ తెలిపింది.

**పిల్లల చదువు, వివాహానికి సాయం**

మరణించిన ఉద్యోగుల పిల్లలు చదువుకుంటే అబ్బాయికి రూ.8 లక్షలు, అమ్మాయికి రూ.10 లక్షలు అందజేస్తారు. వివాహ వయస్సులో ఉన్న పిల్లలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున గరిష్టంగా రూ.10 లక్షల వరకు చెల్లించనున్నారు.

**అంగవైకల్యానికి కూడా బీమా**

ప్రమాదాల్లో పాక్షిక, సంపూర్ణ అంగవైకల్యానికి కూడా రూ.1 కోటి వరకు బీమా వర్తిస్తుంది. గాయాలపై ప్లాస్టిక్ సర్జరీకి రూ.5 లక్షల వరకు సాయం అందించనున్నారు. సింగరేణి డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు సమక్షంలో జరిగిన ఈ ఒప్పందంపై సింగరేణి జీఎం కిరణ్ కుమార్, ఎస్‌బీఐ డీజీఎం నీలాక్షి సింగ్ సంతకాలు చేశారు. ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యమని సింగరేణి అధికారులు పేర్కొన్నారు.

## హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ




**ఆసిఫాబాద్ , ఏప్రిల్ 23:ప్రజా జ్యోతి** హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో గురువారం ఆసిఫాబాద్ పట్టణ వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. రేపు సాయంత్రం జరగనున్న హిందూ సమ్మేళన కార్యక్రమానికి ఆహ్వానిస్తూ ఈ ర్యాలీ చేపట్టారు. కాషాయ జెండాలతో, నినాదాలతో ర్యాలీలో హిందూ బంధువులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. గ్రామాలు, పట్టణంలోని హిందూ బంధువు లంతా రేపు జరిగే సమ్మేళనానికి పెద్ద ఎత్తున తరలిరావాలని నిర్వాహకులు కోరారు. ముస్లిం మైనారిటీ సభ్యుడు ఉబెద్ బిన్ యాహియా ర్యాలీలో పాల్గొన్న వారికి కూల్ డ్రింక్స్, మంచినీరు అందించి మత సామరస్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు భోనగిరి సతీష్ బాబు, కాంద్రే విశాల్, వేణుగోపాల్, నాగుల శ్రీనివాస్, వారణాసి శ్రీనివాస్, సురేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకం ఒక దీపం అది వెలిగితే చీకటి తొలగుతుంది

**ఆళవందార్ వేణు మాధవ్, సామాజిక విశ్లేషకులు**

**మంచిర్యాల, 23 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** పుస్తకం ఒక దీపమైతే, అది వెలిగినప్పుడు అజ్ఞాన చీకట్లు తొలగిపోతాయని సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు. ప్రపంచంలో జ్ఞానం, సాంస్కృతిక విలువలు, మనిషి ఆలోచనా విధానాన్ని పరిచయం చేసేది పుస్తకాలు. పుస్తకాల ప్రాముఖ్యతను గుర్తుచేసే రోజు ప్రపంచ పుస్తక దినోత్సవం, ప్రతి సంవత్సరం ఏప్రిల్ 23న జరుపుకుంటారు. ఈ రోజు చదవడం, జ్ఞానం పెంపొందించుకోవడం, సాహిత్యాన్ని అభివృద్ధి చేయడం ఎంత ముఖ్యమో తెలియజేస్తుందన్నారు . ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని 1995లో యునెస్కో ప్రారంభించింది. ఈ తేదీకి ప్రత్యేకమైన చారిత్రక ప్రాధాన్యం ఉంది. ప్రముఖ సాహితీవేత్తలు విలియం షేక్స్పియర్, మిగెల్ డి సెర్వాంటెస్ వంటి మహానుభావులు ఈ రోజునే మరణించారు. అందుకే ఈ తేదీని సాహిత్యానికి అంకితం చేశారన్నారు. పుస్తకాలు మన జీవితంలో గురువుల వంటివి. అవి మనకు జ్ఞానం అందించడంతో పాటు సృజనాత్మకతను పెంచుతాయి. మన ఆలోచనా శక్తిని విస్తరింపజేసి మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. చరిత్ర, విజ్ఞానం, సాహిత్యం, తత్వశాస్త్రం ఇవి అన్నీ పుస్తకాల ద్వారా మనకు అందుతాయి. ప్రపంచంలో ప్రతి జీవికి మరణం ఉన్నప్పటికీ, పుస్తకానికి మరణం ఉండదన్నారు. చాలా మంది ఉద్యమ కారులు, రాజకీయ వేత్తలు జైలు జీవితం గడిపిన సమయంలో పుస్తక పఠనం, రచనలు చేసి గొప్ప మేధావులుగా నిలిచారు. మన దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ రచించిన గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ, డిస్కవరీ ఆఫ్ ఇండియా, మహాత్మా గాంధీ రచించిన మై ఎక్స్పీరియన్స్ విత్ ట్రూత్ వంటి గ్రంథాలు చరిత్రలో చెరగని ముద్ర వేశాయి. తెలుగులో శ్రీశ్రీ రచించిన మహా ప్రస్థానం, గుడిపాటి వెంకటాచలం రచించిన మైదానం, స్త్రీ వంటి రచనలు కూడా ఎంతో ప్రాముఖ్యత కలిగినవి.




ప్రఖ్యాత సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం గారి "పాత చొక్కా తొడుక్కో, కానీ కొత్త పుస్తకం కొనుక్కో" అన్న మాట పుస్తకాల విలువను స్పష్టం చేస్తుంది. ఉద్యమాలు, ఆందోళనలు చేసే ముందు నాయకులు గత చరిత్ర తెలుసుకోవడానికి పుస్తక పఠనం ఎంతో అవసరం. విద్యార్థులు, ఉద్యోగా న్వేషకులు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారు తప్పనిసరిగా పుస్తకాలు చదవాలన్నారు. నేడు సాంకేతికత పెరిగినప్పటికీ పుస్తక పఠన అలవాటు తగ్గిపోతోంది. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా కారణంగా పిల్లలు, యువత చదువుకు దూరమవుతున్నారు. అయినప్పటికీ, పుస్తకాలు చదవడం మానవ అభివృద్ధికి అత్యంత అవసరం. ఈ-బుక్స్, ఆడియో బుక్స్ వంటి ఆధునిక రూపాల్లో పుస్తకాలు అందుబాటులో ఉన్నా, పుస్తకాన్ని చేతిలో పట్టుకుని చదివే అనుభవం ప్రత్యేకమైనది. డిజిటల్ మార్పులతో పాటు పుస్తకాల విలువ తగ్గకుండా చూసుకోవాలి. చదవడం జీవితాన్ని మార్చగల శక్తి కలిగి ఉంది. ప్రతి రోజు కొంత సమయం పుస్తక పఠనానికి కేటాయిస్తే వ్యక్తిత్వంలో సానుకూల మార్పులు వస్తాయని వేణు మాధవ్ తెలిపారు.

# సీలింగ్, 60 నెలల సగటు విధానం వల్ల పెన్షన్ తగ్గే అవకాశం

**మంచిర్యాల, 23 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** బొగ్గు కార్మికుల భవిష్యనిధి సంస్థ (సీఎంపీఎఫ్ఓ)లో పెన్షన్ ఫండ్ ఆర్థిక పరిస్థితిని సమతుల్యం చేయడానికి ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ కీలక సూచనలు చేసింది. ముఖ్యంగా పెన్షన్ గణనలో చివరి 60 నెలల సగటు వేతనాన్ని పరిగణలోకి తీసుకోవడం, అలాగే 15 వేల వేతన సీలింగ్ విధించడం వంటి ప్రతిపాదనలు చర్చకు వచ్చాయి. ఈ మార్పులు అమలు అయితే కార్మికులకు లభించే పెన్షన్ మొత్తం గణనీయంగా తగ్గే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం సీఎంపీఎఫ్ఓ పరిధిలో కార్మికులకు మెరుగైన పెన్షన్‌తో పాటు పలు ఆర్థిక సదుపాయాలు అందుతున్నాయి. అయితే ఇటీవలి కాలంలో రిటైర్మెంట్ పొందుతున్న వారి సంఖ్య పెరగడం, కొత్తగా చేరే కార్మికుల సంఖ్య తగ్గిపోవడం వల్ల పెన్షన్ ఫండ్‌పై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో దీర్ఘకాలిక స్థిరత్వం కోసం కమిటీ పలు మార్పులను సూచించింది. కమిటీ మొత్తం ఏడు ముఖ్య సిఫార్సులు చేసినప్పటికీ, ఇవి ప్రస్తుతం ప్రతిపాదనల దశలోనే ఉన్నాయి. అమలుకు సంబంధిత బోర్డు ఆమోదం అవసరం. ముఖ్యంగా ఈపీఎఫ్ఓ విధానాల తరహాలో సీఎంపీఎఫ్ఓలో కూడా మార్పులు చేపట్టాలని కమిటీ సూచించింది. ప్రధాన ప్రతిపాదనలు.




**పెన్షన్ గణనకు చివరి 60 నెలల సగటు వేతనం ఆధారం**

గరిష్టంగా 15 వేల వేతన సీలింగ్ అమలు ఇప్పటివరకు చివరి 10 నెలల వేతనాన్ని ఆధారంగా తీసుకుని పెన్షన్ నిర్ణయిస్తుండగా, ఎలాంటి వేతన సీలింగ్ అమల్లో లేదు. కొత్త విధానం అమలు అయితే గరిష్టంగా 15 వేల వరకు మాత్రమే వేతనాన్ని పరిగణనలోకి తీసుకుంటారు.

**కోల్ కంపెనీల అభిప్రాయం:**

కోల్ ఇండియా సహా ఇతర కోల్ సంస్థలు ఒకేసారి భారీ ఆర్థిక సహాయం అందించడం శాశ్వత పరిష్కారం కాదని పేర్కొన్నాయి. దీర్ఘకాలికంగా స్థిరమైన పరిష్కారం కోసం యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ వంటి మార్గాలను పరిశీలించాలని సూచించాయి.

**ట్రేడ్ యూనియన్ల వ్యతిరేకత:**

ఈ ప్రతిపాదనలకు ట్రేడ్ యూనియన్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా 15 వేల సీలింగ్‌ను అంగీకరించబోమని స్పష్టం చేశాయి. ఇది కార్మికుల హక్కులను దెబ్బతీసే చర్యగా అభివర్ణించాయి. ఈ ప్రతిపాదనలు అమలు అయితే పెన్షన్ మొత్తంలో గణనీయమైన తగ్గుదల వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కార్మికుల ప్రయోజనాలను కాపాడే విధంగా తగిన నిర్ణయం తీసుకోవాలని ట్రేడ్ యూనియన్లు డిమాండ్ చేస్తున్నాయి.

## మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఇంగ్లీష్ భాష దినోత్సవం

-- ప్రపంచ పుస్తక దినోత్సవం



**మంచిర్యాల, 23 ఏప్రిల్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, మంచిర్యాలలో విలియం షేక్స్పియర్ జన్మదినాన్ని పురస్కరించుకుని 'ఇంగ్లీష్ భాష దినోత్సవం'తో పాటు ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్స్పియర్ రచనలపై విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించేందుకు పుస్తక పఠన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఆయన నాటకాలు, సానెట్లలోని కొన్ని భాగాలను చదివి, ఆయన భాష, భావ వ్యక్తీకరణ, సాహిత్య గాఢతపై అవగాహన పెంచుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ఇంగ్లీష్ భాష ప్రాముఖ్యత ఎంతో ఉందని, కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు ఉద్యోగ అవకాశాల అభివృద్ధిలో ఆంగ్ల భాష కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. పుస్తక పఠనం వల్ల వ్యక్తిత్వ వికాసం, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ పత్తి సునీత, వహీదా, లైబ్రేరియన్ డాక్టర్ ఎన్. పద్మారాణి సమన్వయంతో నిర్వహించారు.

## కారుణ్య నియామకాలతో పోలీస్ కుటుంబాలకు ఆశాకిరణం

**ఆసిఫాబాద్‌లో ఐదుగురికి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు**



**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ ఏప్రిల్ 23** కొమురం భీం ఆసిఫాబాద్: విధి నిర్వహణలో ఉండగా ప్రాణాలు కోల్పోయిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కారుణ్య నియామకాల కింద ఎంపికైన ఐదుగురికి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ నియామక పత్రాలను ఎస్పీ స్వయంగా అందజేశారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోయిన తర్వాత ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ నియామకాలు కల్పిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కొత్తగా విధుల్లో చేరుతున్న అభ్యర్థులు క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, తమ కుటుంబాలకు గౌరవం తీసుకు రావాలని సూచించారు. నియామక పత్రాలు అందుకున్న వారిలో మరణించిన కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్ల వారసులు ఉన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ పత్రాలు అందుకున్న అభ్యర్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి క్లిష్ట సమయంలో ఉపాధి కల్పించినందుకు ప్రభుత్వం మరియు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. నియామక పత్రాలు పొందిన వారిలో జాదవ్ రాజ్ కుమార్, కే వినోద్ కుమార్, రాథోడ్ మమత, ముదాసిర్ అహ్మద్, నాగార్జున ఉన్నారు. కార్యక్రమంలో ఏ.సూపరింటెండెంట్ ఖలీముద్దీన్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు మున్నం విజయ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె విరమించి విధుల్లో చేరాలని పిలుపు

## ఆర్టీసీ కార్మికులతో సుగుణక్క చర్చలు

**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్ట్ ఏప్రిల్ 23 ఆసిఫాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో ఆసిఫాబాద్ బస్సు డిపో వద్ద రాజకీయ, పరిపాలనా చర్యలు వేగం పుంజుకున్నాయి. ఈ క్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క డిపోను సందర్శించి సమ్మెలో ఉన్న కార్మికులతో నేరుగా మాట్లాడటం ప్రాధాన్యత సంతరించుకుంది. డిపో ప్రాంగణంలో కార్మికులతో జరిగిన చర్చల సందర్భంగా సుగుణక్క పరిస్థితిని సానుకూల దృక్పథంతో పరిశీలించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. కార్మికులు ఉంచిన 32 డిమాండ్లలో ఇప్పటికే 29 సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. మిగిలిన డిమాండ్లపై కూడా చర్చలు సానుకూల దిశలో సాగుతున్నాయని, త్వరలోనే పరిష్కారం దిశగా అడుగులు పడతాయని ఆమె నమ్మకం వ్యక్తం చేశారు. సమ్మె కారణంగా సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు, ఉద్యోగులు, రోజువారీ ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్న దృష్ట్యా కార్మికులు ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని సమ్మె విరమించి విధుల్లో చేరాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల న్యాయమైన సమస్యలు తప్పకుండా పరిష్కారమవుతాయని హామీ ఇస్తూ, ప్రభుత్వం-- కార్మికుల మధ్య పరస్పర అవగాహన అవసరమని ఆమె సూచించారు. అనంతరం సుగుణక్క ఆసిఫాబాద్ బస్టాండ్‌ను



సందర్శించి సమ్మె నేపథ్యంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక సదుపాయాలను పరిశీలించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. అవసరమైన చోట అదనపు వాహనాలు, సమాచారం అందించే సిబ్బంది, తాగునీరు వంటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్లు తారిక్, భీమ్ రావ్, ప్రధాన కార్యదర్శి బుద్దె విజయ్ కుమార్, కార్యదర్శి కుర్సెంగా శోభన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాంచందర్, వేముల హేమలత, మాజీ ఎంపీటీసీ సిడాం తిరుపతి, కాంగ్రెస్ నాయకులు ఎల్లూరి రాము, గౌరన్న, కొట్నాక గణపతి, పెందోర్ ధర్ము, సాయి, మారుతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు. మొత్తంగా, సమ్మె పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బందులు తగ్గించే దిశగా రాజకీయ నాయకత్వం, అధికార యంత్రాంగం చురుకుగా కదలికలు చేపట్టినట్లు ఈ సందర్శన స్పష్టం చేసింది.

# ఆర్టీసీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మారాలి

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి – సీఐటీయూ

సమ్మె చేస్తున్న జేఏసీ నాయకులతో చర్చలు జరిపి సమ్మె విరమణకు చర్యలు తీసుకోవాలి ఆర్టీసీని ప్రైవేటీకరిస్తే ఊరుకోం

ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు



**మంచిర్యాల, 23,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల ఆర్టీసీ డిపో వద్ద సమ్మె చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు సంఘీభావం తెలుపుతూ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బస్టాండ్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మంచిర్యాల జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం దారుణమని విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు ప్రభుత్వానికి వినతులు ఇచ్చినా స్పందించక పోవడంతో కార్మికులు సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసిన తర్వాత ప్రయాణికుల సంఖ్య పెరిగిందని, దానికి అనుగుణంగా బస్సులు, సిబ్బంది పెరుగుతారని ఆశించినప్పటికీ అలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మోటార్ వెహికిల్స్ చట్టం-2019, విద్యుత్ బస్సుల విధానం వల్ల ఆర్టీసీలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని తెలిపారు. విద్యుత్ బస్సులను గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ (జీసీసీ) పద్ధతిలో అమలు చేయడం వల్ల బస్సుల కొనుగోలు, నిర్వహణ, ఆపరేషన్ అన్నీ ప్రైవేటు కంపెనీల చేతుల్లోకి వెళ్లిపోతాయని, ఆర్టీసీల పాత్ర తగ్గిపోతుందన్నారు. ఈ విధానం కొనసాగితే భవిష్యత్తులో ఆర్టీసీలు కనుమరుగై, ప్రైవేటు కార్పొరేట్ సంస్థలు ఆధిపత్యం చెలాయించే ప్రమాదం ఉందన్నారు. హైదరాబాద్ లో మౌలిక వసతుల పేరుతో ప్రజలపై రోజుకు సుమారు 50 లక్షల వరకు భారం పడుతోందని, ఇది మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి, జీసీసీ పద్ధతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు సంస్థలకు ఇస్తున్న సబ్సిడీలను ఆర్టీసీలకే అందజేయాలని, ఆర్టీసీలే నేరుగా విద్యుత్ బస్సులను కొనుగోలు చేసుకునేలా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరారు. ప్రజల అవసరాల మేరకు బస్సుల సంఖ్య పెంచాలని, పీఎం ఈ-డ్రైవ్ పథకంలో ఇస్తున్న సబ్సిడీలను ఆర్టీసీ చేపడుతున్న రెట్రో ఫిట్‌మెంట్ బస్సులకు కూడా వర్తింప చేయాలని, కార్మికుల ఉద్యోగ భద్రతను కల్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సమ్మె చేస్తున్న జేఏసీ నాయకులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించి సమ్మె విరమణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సంకె రవి, జిల్లా సహాయ కార్యదర్శి సాంబారి వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులు గోమాస ప్రకాష్, మండల కన్వీనర్ పసుల తిరుపతి, నాయకులు చిందం వెంకటేష్, చిప్పకుర్తి కుమార్, బానేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఆధ్వర్యంలో అబ్దుల్ రహేమాన్ జన్మదిన వేడుకలు



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 23:**(ప్రజా జ్యోతి) టీయూడబ్ల్యూజే-ఐజేయూ జిల్లా అధ్యక్షులు, "ఉద్యమ కెరటం" పత్రిక వ్యవస్థాపకులు, సామాజిక కార్యకర్త అబ్దుల్ రహేమాన్ జన్మదిన వేడుకలు గురువారం నగరంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సీనియర్ జర్నలిస్టులు, ప్రజా సంఘాల నేతలు, సాహితీవేత్తలు పాల్గొని అబ్దుల్ రహేమాన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తన కలంతో ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ న్యాయం కోసం రహేమాన్ నిరంతరం పోరాడుతున్నారని ప్రశంసించారు. "ఉద్యమ కెరటం" ద్వారా ఆయన చేస్తున్న సామాజిక సేవ చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పేదలకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, స్థానిక జర్నలిస్టులు, అబ్దుల్ రహేమాన్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా విజిత్ కుమార్



**జన్నారం,ఏప్రిల్23(ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా విజిత్ కుమార్ గురువారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలోనే విద్యార్థులకు నాణ్య మైన విద్య లభిస్తుందని, ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు అన్ని రకాల వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని, కావున విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ కళాశాలలకు మాత్రమే రావాలని కోరారు. నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్ విజిత్ కుమార్ ను కళాశాల అధ్యాపకులు స్వాగతం పలికారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**జన్నారం,ఏప్రిల్23 (ప్రజాజ్యోతి)** జన్నారం మండలంలోని తపాలపూర్ జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం రోజున విద్యార్థులకు గ్రాడ్యుయేషన్‌డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుంపల తిరుపతి విద్యార్థులకు పట్టా అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీలలో నిర్వహించే గ్రాడ్యుయేషన్ సెర్మనీ కార్యక్రమాన్ని మన ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించుకోవడం ఎంతో గర్వకారణమని అన్నారు. అలాగే వేసవి సెలవుల్లో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, గోపాల్, రామారావు, శ్రీనివాస్, శరిష్మా విద్యార్థులు పాల్గొన్నారు

# మానవ తప్పిదాలతోనే భూగోళానికి విఘాతం

పర్యావరణ మిత్ర అలవాట్లు ప్రకృతి రక్షణకు మెట్లు నేల తల్లిని పచ్చదనంతో నింపాలి

ప్రకృతి మిత్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గుండేటి యోగేశ్వర్ "ప్రకృతి మిత్ర" ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ధరిత్రీ దినోత్సవం

**మంచిర్యాల, 23,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ప్రపంచ ధరిత్రీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల లో ప్రకృతి మిత్ర పర్యావరణ, సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం భూగోళ సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిధిలోని వేంపల్లి ఎస్.ఆర్.కె.ఎం నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు "భూగోళ సంరక్షణ -- మానవ బాధ్యత" అనే అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రకృతిపై పాటలు పాడి ఆకట్టుకున్నారు. అతిథులకు మట్టి పాత్రలను అందజేశారు. అలాగే ప్రకృతి సిద్ధ వస్తువుల ప్రదర్శన ఏర్పాటు చేసి సందేశాత్మక ప్లకార్డులతో నినాదాలు చేశారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో వనమహోత్సవం నిర్వహించి గుండేటి యోగేశ్వర్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా భూగర్భ జల శాఖ అధికారి వేముల సురేష్ మాట్లాడుతూ, భూగర్భ జలాలు, వర్షపు నీటిని సంరక్షించేందుకు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వ వాల్టా చట్టం నిబంధనల మేరకు బోర్‌వెల్స్ ఏర్పాటు చేసి నీటి వనరులను కాపాడాలని, నీటి కాలుష్యాన్ని నివారించాలని అన్నారు. నీటిని పొదుపు చేయడం ద్వారా భావిత రాలకు అందించే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తెలిపారు. ప్రకృతి మిత్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ, మానవ తప్పిదాల వల్లే భూగోళానికి విఘాతం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.




నేల, నీరు, గాలి, చెట్లకు హాని కలగకుండా పర్యావరణ మిత్ర అలవాట్లు అలవరుచు కోవాలని పిలుపునిచ్చారు. గ్లోబల్ వార్మింగ్ నివారణకు హానికర వాయువులను నియంత్రించడం, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వినియోగం పెంచడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను విరమించి బట్ట సంచులు ఉపయోగించడం అవసరమని సూచించారు. తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ మాట్లాడుతూ పుట్టినరోజులు, ప్రత్యేక సందర్భాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ పోటు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, పండుగల ఆచారాలు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతున్నాయని, మన దేశం ప్రపంచానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ హెచ్ఈఓ జి. నాందేవ్, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ ప్రేమ్ కుమార్, పర్యావరణ ప్రేమికులు మోతె శరత్ చంద్ర, రాజశేఖర్, కుమ్మరి కళాకారులు రాజేంద్రప్రసాద్, సిబ్బంది యుగంధర్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లక్ష్యాలకు అనుగుణంగా రక్షణతో కూడిన ఉత్పత్తి పెంపు అవసరం

## సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు

**మంచిర్యాల, 23 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** సింగరేణి సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా రక్షణతో కూడిన ఉత్పత్తి పెంపుపై అధికారులు దృష్టి సారించాలని సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ ఌ ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు సూచించారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా పర్యటనలో భాగంగా ఐకే ఓసీలో గురువారం ఆయన పర్యటించారు. గురువారం ఉదయం శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని ఇందారం ఉపరితల గనిని సందర్శించిన వెంకటేశ్వర్లు, ఐకే ఓసీలోని క్వారీలు, పని ప్రదేశాలను పరిశీలించారు. ఓబీ తొలగింపు, బొగ్గు ఉత్పత్తి, యంత్రాల పనితీరు తదితర అంశాలను స్వయంగా పరిశీలిస్తూ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నూతన ఆర్థిక సంవత్సరంలో సంస్థ నిర్ణయించిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాల సాధనే ధ్యేయంగా ఈ పర్యటన కొనసాగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను సమీక్షించి, సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా రక్షణతో కూడిన ఉత్పత్తి పెంపుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రతిరోజూ 1200 టన్నుల బొగ్గు ఉత్పత్తి, 5 వేల టన్నుల ఓబీ తొలగింపు జరగాలని ఆదేశించారు. ఐకే ఓసీకి నిర్దేశించిన టార్గెట్‌ను సాధించేందుకు రోజువారీ ఉత్పత్తిని మరింత పెంచాలని సూచించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు తీసుకుని



ఉత్పత్తికి ఎలాంటి ఆటంకం కలగకుం డా ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా ఇంచార్జ్ జీఎం కె. రాజేందర్, బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జీఎం వీరభద్రం, ఐకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.వి. రెడ్డి, మేనేజర్ ఆపరేషన్స్ శంకర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రామకృష్ణ, రక్షణ అధికారి మహేష్, ఆఫ్‌లోడింగ్ ఇంచార్జ్ రామా నాయుడు, సర్వేయర్ రాంమోహన్ తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బొగ్గును వినియోగదారులకు సకాలంలో చేర్చే బాధ్యత సీహెచ్పీ అధికారులదే

శ్రీరాంపూర్ సీహెచ్పీని సందర్శించిన డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు



**మంచిర్యాల, 23, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** బొగ్గును వినియోగదారులకు సకాలంలో చేర్చే బాధ్యత సీహెచ్పీ అధికారులదేనని శ్రీరాంపూర్ ఏరియా పర్యటనలో భాగంగా శ్రీరాంపూర్ సీహెచ్పీని సందర్శించిన డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా సీహెచ్పీలో గురువారం పర్యటించిన సింగరేణి డైరెక్టర్ (పీపీ) కె. వెంకటేశ్వర్లు, సీహెచ్పీ ఇంచార్జ్ కార్యాలయంలో ఏరియా అధికారులు, సీహెచ్పీ అధికారులతో ఆపరేషన్స్‌పై విస్తృతంగా చర్చించారు. సింగరేణిలోనే అతిపెద్ద ఏరియాగా ఉన్న శ్రీరాంపూర్లోని అన్ని గనుల్లో ఉత్పత్తి అయ్యే బొగ్గును వినియోగదారులకు సమయానికి చేర్చే బాధ్యత సీహెచ్పీ అధికారులదేనని స్పష్టం చేశారు. శ్రీరాంపూర్ ఏరియా సీహెచ్పీ సామర్థ్యం, వివిధ గనుల నుంచి వచ్చే బొగ్గు పరిమాణం, ప్రతిరోజూ జరిగే డిస్పాచ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రానున్న రెండు మూడు నెలల్లో ఏరియా వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి పెరగనున్న నేపథ్యంలో, అందుకు అనుగుణంగా అడ్మిటెన్స్ మరియు డిస్పాచ్ సక్రమంగా జరిగేలా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. బొగ్గు డిస్పాచ్ కోసం రైల్వే శాఖ కేటాయించిన రేకులు సమయానికి వినియోగించి, పెనాల్టీలు లేకుండా డిస్పాచ్ నిర్వహించాలని ఆదేశించారు. వందశాతం మాన్‌పవర్ మరియు మెటీరియల్స్ వినియోగం జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా ఇంచార్జ్ జీఎం కె. రాజేందర్, బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జీఎం వీరభద్రం, ఐకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.వి. రెడ్డి, శ్రీరాంపూర్ సీహెచ్పీ ఇంచార్జ్ చంద్రలింగం తదితర అధికారులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లిలో సింగరేణి ఉచిత వైద్య శిబిరం




**జైపూర్, ఏప్రిల్ 23:** ప్రజా జ్యోతి సింగరేణి విద్యుత్ థర్మల్ ప్లాంట్ ఆధ్వర్యంలో జైపూర్ మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు, గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రధాన అధికారి ఎం. మదన్మోహన్ మాట్లాడుతూ సింగరేణి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్లాంట్ పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ఇటువంటి శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, గ్రామ ప్రజల ఆరోగ్య పరిస్థితులను ముందుగానే తెలుసుకొని వ్యాధులను నివారించడం లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ మేరకు వైద్యుడు కె. పవన్ తెలిపిన వివరాల ప్రకారం శిబిరంలో మహిళలు వృద్ధులు సహా మొత్తం 44 మంది పరీక్షలు చేయించుకోగా వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.

## పంచాయతీల్లో పారిశుధ్యం పనితీరుపై ఎంపీవో దృష్టి



**జైపూర్, ఏప్రిల్ 23:** ప్రజా జ్యోతి జైపూర్ మండలంలోని గంగిపెల్లి, పెగడపల్లి గ్రామ పంచాయతీలలో గురువారం నిర్వహించిన యాప్ ఇన్స్పెక్షన్‌లో మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు పలు కీలక సూచనలు చేశారు.గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కడా ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,ఇంటింటి చెత్త సేకరణను క్రమబద్ధీకరించి తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా ట్రాక్టర్లకు గన్ని సంచులు ఏర్పాటు చేయాలని సూచించారు.కంపోస్ట్ షెడ్‌లలో వర్మీ కంపోస్ట్ తయారీ చేపట్టాలని తెలిపారు.ఉపాధిహామీ కూలీలకు టెంట్ త్రాగునీరు షేడ్ నెట్ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.పంచాయతీలలో రిజిస్టర్ల నిర్వహణను పర్యవేక్షిస్తూ వాటిని సమయానుకూలంగా అప్డేట్ చేయాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నర్సరీలలో మొక్కలకు ప్రతిరోజూ నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీఓ శ్రీపతి బాబురావు, (ఏపీఓ) బాలయ్య,పెగడపెల్లి సర్పంచ్ రామగిరి రామన్న, పంచాయతీ కార్యదర్శులు శ్రీవాణి, ఏ. సత్యనారాయణ,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సేవతో స్ఫూర్తి నింపిన జన్మదినం

**-- అబ్దుల్ రహేమాన్‌కు జర్నలిస్టుల ఘన సత్కారం**



**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ ఏప్రిల్ 23** టీయూడబ్ల్యూజే-ఐజేయూ జిల్లా అధ్యక్షులు, "ఉద్యమ కెరటం" పత్రిక వ్యవస్థాపకులు, సామాజిక కార్యకర్త అబ్దుల్ రహేమాన్ జన్మదిన వేడుకలు గురువారం ఆసిఫాబాద్ పట్టణంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా, అర్థవంతంగా నిర్వహించబడ్డాయి. సీనియర్ జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు, సాహితీవేత్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, అబ్దుల్ రహేమాన్ తన కలంతో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, పత్రికారంగంలో ఆయన నిబద్ధత, అంకితభావం యువ జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. "ఉద్యమ కెరటం" పత్రిక ద్వారా ఆయన చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పేదలకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ రహేమాన్ తనకు అందుతున్న ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి కొనసాగిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, స్థానిక జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు.ఎస్.ఐ ఉదయ్ కిరణ్



**జన్నారం,ఏప్రిల్23(ప్రజాజ్యోతి)**శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ హెచ్చరించారు.గురువారం రోజున జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే విధమైన చర్యలకు దూరంగా ఉండాలని, చట్టపరమైన నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. భవిష్యత్తులో ఎటువంటి నేర కార్యకలాపాలకు పాల్పడిన పక్షంలో వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంబంధిత వ్యక్తులు మంచి పౌరులుగా మారి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.ప్రజల ప్రాణ,ఆస్తి రక్షణకు,శాంతి భద్రతల పరిరక్షణకు జన్నారం పోలీసులు కట్టుబడి ఉంటారని అన్నారు.

## మేకల మండి వేలంపాట బకాయి వసూళ్లు అంతంతే



**మంచిర్యాలరూరల్ ఏప్రిల్23 (ప్రజాజ్యోతి)** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత ఏడాది నిర్వహించిన మేకల మండి వేలంపాటల్లో ఒక కాంట్రాక్టర్ చెల్లింపుల వ్యవహారం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. సంబంధిత వివరాల ప్రకారం, బాబు అనే వ్యక్తి సుమారు రూ.35 లక్షల 51 వేయిలు మొత్తానికి వేలంపాటను దక్కించుకున్నాడు.ఒప్పంద నిబంధనల ప్రకారం, ఈ మొత్తాన్ని మూడు విడతలుగా కార్పొరేషన్‌కు చెల్లించాల్సి ఉంది. వేలంపాటలో గెలుపొందిన తర్వాత కాంట్రాక్టర్ ముందుగా సుమారు రూ.2.5 లక్షల డిపాజిట్ చెక్కు డిడి రూపంలో చెల్లించినట్లు సమాచారం. అనంతరం కొంతకొంతగా చెల్లింపులు చేస్తూ వచ్చినప్పటికీ, గడువు ముగిసే నాటికి మొత్తం బకాయి పూర్తిగా చెల్లించలేదు. ఇటీవల కాలంలో సుమారు రూ.10 లక్షలు చెల్లించినట్లు తెలిసింది.అయినప్పటికీ ఇంకా సుమారు రూ.7లక్షల వరకు బకాయి ఉన్నట్లు తెలిసింది. ఒప్పంద నిబంధనల ప్రకారం,నిర్ణీత గడువులోగా మొత్తం చెల్లింపులు పూర్తి చేయాలి.గడువు దాటిన సమయంలో మిగిలిన సొమ్ముకు2రెట్ల వడ్డీ సైతం విధించాలి.గడువు దాటిన సందర్భంలో,రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం నోటీసులు జారీ చేసి,అవసరమైతే కాంట్రాక్టర్ ఆస్తులను జప్తు చేయాల్సి ఉంటుంది.కానీ కాంట్రాక్టర్ పై మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. కాంట్రాక్టర్‌పై అధికారులు ఎందుకు సడలింపు ఇచ్చారనే అంశం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది. నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయకపోవడం, బకాయిల వసూళ్లలో ఆలస్యం జరగడం వంటి అంశాలు పరిపాలనలో పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వడంతో పాటు,బకాయిల వసూళ్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.మున్సిపల్ వ్యవస్థలో నిబంధనలు కచ్చితంగా అమలు చేయబడితేనే ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ పంపిణీ చేసిన సర్పంచ్ గంగారాం



**-ఆసిఫాబాద్, ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** ఎండల తీవ్రత నేపథ్యంలో అంకుసాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ కూలీలకు గురువారం సర్పంచ్ టెకం గంగారాం ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచినీరు పంపిణీ చేశారు.గ్రామ పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు పని ప్రదేశాన్ని సందర్శించి కూలీల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓఆర్ఎస్ ద్రావణం తాగే విధానాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఉపాధి కూలీలు పాల్గొన్నారు

## స్వీయ గణన ద్వారా జనగణన వేగవంతం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 23, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** జనగణన--2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియ నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జనగణనను రెండు విడతలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి విడతలో మే 11 నుంచి జూన్ 9 వరకు ఇండ్ల గణన, రెండవ విడతలో జనగణన కార్యక్రమం చేపట్టబడుతుందన్నారు. డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి నాణ్యమైన, స్పష్టమైన జనాభా జాబితా రూపొందించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు తగిన శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. స్వీయ గణన కార్యక్రమంపై ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రముఖులు, యువత, స్వయం సహాయక సంఘాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ నెల 26 నుంచి మే 10 వరకు స్వీయ గణన పోర్టల్ అందుబాటులో ఉంటుందని, జిల్లా స్థాయి అధికారులు ప్రతిరోజూ వివరాలను నవీకరించాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీ లలో ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు జనాభా ప్రాతిపదికన అమలవుతున్నందున, ఖచ్చితమైన వివరాలు నమోదు కావడానికి ప్రజలు సహకరించాలని కోరారు.ఈ నెల 26 నుండి మే 10 వరకు ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా స్వీయ గణన చేసుకోవచ్చని తెలిపారు. జనగణనలో భాగంగా అధికారులు ఇంటికి వచ్చినప్పుడు స్వీయ గణన ఐడీ ఇవ్వవచ్చని సూచించారు. అధికారులు వచ్చిన సమయంలో ప్రజలు వాస్తవ సమాచారాన్ని అందించాలని కోరారు.దినపత్రికలు, లోకల్ కేబుల్ చానళ్లు, వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా, కార్యాలయ ప్రదర్శనల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# నకిలీ విత్తనాల రవాణా విక్రయంపై కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**కొమరం భీం జిల్లా ప్రతినిధి ( వాంకిడి ) ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నకిలీ, నిషేధిత విత్తనాల రవాణా, విక్రయంపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, డి. ఎస్. పి. మసీనొద్దీన్ లతో కలిసి మండలాల తహసిల్దార్లు వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ నిషేధిత విత్తనాల రవాణా విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాబోయే వానాకాలం దృష్ట్యా విత్తన సరఫరా, నిల్వలు, నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారించాలని విత్తన దుకాణాలు గోదాములను అక్రమంగా తనిఖీ చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారు, సరైన అనుమతులు లేకుండా వ్యాపారం చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. జిల్లా సరిహద్దులలో చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని, ఇతర ప్రాంతాల నుండి వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల రవాణాపై నిఘా ఉంచాలని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా వ్యవసాయ అధికారులు చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలను వినియోగించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించి నకిలీ విత్తనాల గుర్తింపు, రసీదు స్వీకరణ ప్రాముఖ్యతపై రైతులకు వివరించాలని తెలిపారు. నకిలీ విత్తనాల నియంత్రణ కొరకు ప్రత్యేక



బృందాలను ఏర్పాటు చేయాలని, బృంద సభ్యులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తనిఖీలు చేపట్టాలని తెలిపారు. ప్రతి మండలంలో తహసిల్దార్లు, వ్యవసాయ అధికారులు పోలీస్ శాఖ సమన్వయంతో నకిలీ విత్తనాలను పూర్తిస్థాయిలో నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంగించిన వారిపై కేసులు నమోదు చేసి అవసరమైతే లైసెన్సులు రద్దు చేయాలని తెలిపారు జిల్లాలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విధానాల ప్రకారం ఇసుక త్రవ్వకం, రవాణా పారదర్శకంగా సాగేందుకు ఆన్ లైన్ వ్యవస్థను కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వాహనాలను ఫీజు చేయాలని, ఇసుక రవాణా పూర్తిగా ఆన్ లైన్ బుకింగ్ ద్వారా మాత్రమే జరగాలని తెలిపారు. ప్రజలు ఇసుక అక్రమ రవాణాను నిర్వహించడంలో భాగస్వాములు కావాలని, ఎక్కడైనా అక్రమ తరలింపు జరుగుతున్నట్లయితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నిబంధనలకు అనుగుణంగా అభివృద్ధి చేపట్టాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)**

**పి. చంద్రయ్య**

**మంచిర్యాల, 23 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా భూమి అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ పట్టణ పరిధిలో ఏర్పాటు చేస్తున్నలే అవుట్ స్థలాన్ని గురువారం మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, జిల్లా పట్టణ ప్రణాళిక అధికారి సంపత్‌లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లే అవుట్ పనులను ప్రభుత్వ నిబంధనలకు లోబడి నిర్వహించాలని సూచించారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువ వ్యవస్థ, ఉద్యానవనం, ఖాళీ స్థలాలు వంటి మౌలిక సదుపాయాలను ప్రామాణికంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. లే అవుట్ ఆమోదానికి సంబంధించిన రికార్డులను సమగ్రంగా పరిశీలించి ఎలాంటి లోపాలు లేకుండా పనులు పూర్తి చేయాలని, అనుమతుల మేరకే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలన్నారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా పనులు నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘించి నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం ప్రధానమంత్రి--అజయ్ పథకం కింద ఎంపికైన మండలంలోని కత్తెరసాల గ్రామపంచాయతీ పరిధిలోని కత్తెరసాల, నర్సక్కపేట్, పాగేపల్లి గ్రామాలలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్, మండల పంచాయతీ అధికారి అజ్మత్‌లతో కలిసి పర్యటించారు. గ్రామాల్లో కొనసాగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి కాలువల శుభ్రత, మురుగునీటి పారుదల వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.పగటి



వేళల్లో వీధి దీపాలు వెలుగుతుండడాన్ని గమనించి విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానమంత్రి--అజయ్ పథకం కింద ఎస్సీ కాలనీలో ప్రతిపాదించిన మురుగు కాలువల పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని, పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గ్రామంలోని తాగునీటి సరఫరా వ్యవస్థను పరిశీలించి దెబ్బతిన్న పైపుల కారణంగా నిలిచిపోయిన నీటి ట్యాంకును మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. నర్సక్కపేట్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాల సరిహద్దు సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేయగా ట్రేడ్ లైసెన్స్ పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించి, బకాయిలను వెంటనే చెల్లించాలని యజమానికి సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బకాయిలు తీర్చకపోతే ఆందోళనలే మార్గం

**- సిఐటీయూ**



**రామకృష్ణాపూర్,ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** రామకృష్ణాపూర్: సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (జ×ఖ) ఆధ్వర్యంలో ఈ నెల 28న హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధ ముందు నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను రామకృష్ణాపూర్ సిహెచ్పీ వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అయిందాల శీను, పిట్ సెక్రటరీ గుజ్. సతీష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్. వెంకటస్వామి మాట్లాడుతూ, సంస్థకు రావాల్సిన బకాయిలు పెరుగుతుండగా ఆర్థికంగా ఎలా నిలదొక్కుకుంటుందో ప్రభుత్వం ఆలోచించాలని అన్నారు. ప్రజాప్రతినిధులు సమస్యను పట్టించు కోకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. బకాయిలు చెల్లించని సంస్థలపై ఒత్తిడి తీసుకురావడానికే ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అవసరమైతే మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఇదే పరిస్థితి కొనసాగితే సంస్థ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు కల్పించాలన్న విషయం పై చర్చ

**అక్రిడేషన్ కమిటీ జర్నలిస్టుల తొలి సమావేశంలో**

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. హరిత,డిపిఆర్ఓ సంపత్ కుమార్:బి**

**కృతజ్ఞతలు తెలిపిన అక్రిడేషన్ కమిటీ నెంబర్ లు, టియుడబ్ల్యూజే (హెచ్)జిల్లా కన్వీనర్ రవి నాయక్,:**



**ఏప్రిల్ 23, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ సమీకృత కార్యాలయంలో అక్రిడేషన్ కమిటీ తొలి సమావేశానికి జిల్లా కలెక్టర్ కె. హరిత, డిస్టిక్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ సంపత్ కుమార్ పాల్గొని అక్రిడేషన్ కమిటీ జర్నలిస్టులతో తొలి సమావేశం ఏర్పాటు చేశారు.అక్రిడేషన్ కమిటీ జర్నలిస్టులు నెంబర్ లు టీయూడబ్ల్యూజే (హెచ్) కమిటీ జిల్లా కన్వీనర్ రవి నాయక్, అక్రిడేషన్ కమిటీ జర్నలిస్టులతో కలిసి జిల్లా కలెక్టర్ కె.హరిత తో మాట్లాడుతూ.. జర్నలిస్టు ల పలు సమస్యలను జిల్లా కలెక్టర్ కె. హరిత దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కల్పించాలన్న విషయంపై ప్రధానంగా చర్చ జరిపారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. హరిత జర్నలిస్ట్ సమస్యలపై సానుకూలం గా స్పందించారని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ కె. హరిత, డిపిఆర్ఓ సంపత్ కుమార్ కు అక్రిడేషన్ కమిటీ జర్నలిస్టులు, తీయుడబ్ల్యూజే (హెచ్) జిల్లా కన్వీనర్ రవి నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## భగీరథుడి త్యాగం స్ఫూర్తిదాయకం: కలెక్టర్ హరిత

**ఆసిఫాబాద్ కలెక్టరేట్‌లో భగీరథ జయంతి**

**భగీరథ మహర్షికి కలెక్టరేట్‌లో ఘన నివాళి**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి**ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిత భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన త్యాగాలను, సేవలను స్మరించుకుంటూ మాట్లాడారు. గంగానదిని భూమిపైకి తీసుకువచ్చేందుకు భగీరథుడు చేసిన తపస్సు, కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఆయన చూపిన మార్గం స్ఫూర్తిదాయకమని తెలిపారు. ప్రతి ఉద్యోగి భగీరథుడి పట్టుదలను అలవర్చుకుని ప్రజాసేవ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఆర్వో, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోల్‌మామడ వద్ద బైక్ ప్రమాదం ఇద్దరికి తీవ్ర గాయాలు



**నేరడిగొండ ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** :మండల పరిధిలోని రోల్‌మామడ గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, పెట్రోలింగ్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం, ఆదిలాబాద్ నుండి నిర్మల్ వైపు వెళ్తున్న 01జఖ5819 నంబరు గల బైక్ రోల్‌మామడ సమీపంలోని చైనేజ్ నంబర్ 247o200 (ఎల్‌హెచ్‌ఎస్) వద్ద అదుపు తప్పి కిందపడింది. ఈ ప్రమాదంలో బోథ్ మండలం బాబేరా గ్రామానికి చెందిన దేవరావు (40) తలకు తీవ్ర గాయం కావడంతో పాటు నోటి నుండి రక్తస్రావం కావడంతో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. అతనితో పాటు ప్రయాణిస్తున్న నేరడిగొండ మండలం రోల్‌మామడ గ్రామానికి చెందిన మాడవి లక్ష్మణ్‌కు ముఖం, భుజం, కాలికి తీవ్ర రాపిడి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే పెట్రోలింగ్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించి రక్తస్రావాన్ని అరికట్టారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వారిని నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఎస్టిపిపిని సందర్శించిన సిఐఎస్ఎఫ్ డీఐజీ



**జైపూర్ ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను సిఐఎస్ఎఫ్ డీఐజీ ఎం.జీ. రాఘవేంద్ర కుమార్ గురువారం పరిశీలించారు. ప్లాంట్‌కు చేరుకున్న ఆయనకు జీఎం ఎం. మదన్ మోహన్ పూల మొక్క అందించి స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం ప్లాంట్‌లోని సిఐఎస్ఎఫ్ యూనిట్‌ను తనిఖీ చేసిన డీఐజీ భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్లాంట్ భద్రతను మరింత మెరుగు పర్చేందుకు అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ కమాండెంట్ చాంచల్ సర్కార్, డీజీఎం (పర్సనల్) కిరణ్ బాబు, ఎస్ఓటు జీఎం శంకర్, అసిస్టెంట్ కమాండెంట్లు, సిఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## టి యు సి ఐ 140వ మే డే పోస్టరు ఆవిష్కరణ

**(టి యు సి ఐ) జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ గంగన్న.**



**నిర్మల్, ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):** లక్ష్మన్ చందా మండలం వడ్యాల్ గ్రామం లో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా.( టి యు సి ఐ) ఆధ్వర్యంలో గురువారం రోజున బీడీ ఫ్యాక్టరీలో 140 వ,మేడే పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా (టి యు సి ఐ)జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ గంగన్న మాట్లాడుతూ చికాగో నగరన చిందిన రక్తం కాలువలై ప్రవహించే నగరవీధుల్లోన జండాలేరుపే క్కినాయి ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలని పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలని పని స్థలాల్లో మెరుగైన పరిస్థితులు కావాలని పెట్టుబడిదారుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన రోజే మేడే 1886 సంవత్సరంలో మే ఒకటిన శ్రామిక వర్గ కార్మిక వర్గ పోరాట దినంగా పాటించాలని కార్మిక నాయకుల త్యాగంతో రక్త తరపనతో ఎరుపెక్కిన జెండానే సుత్తి కొడవలి జెండా కార్మిక జెండా ఆ పోరాట ఫలితమే ప్రపంచ వ్యాప్తంగా నేడు ఎనిమిది గంటల పని దినం అమలవుతుంది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న పని భారానికి పని గంటల పెంపుకి శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలి. భారతదేశంలో కూడా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో పరిశ్రమల్లో షాపింగ్ మాల్స్,స్విగ్గి, జోమాటోలలో ఉద్యోగులకు ఇతర రంగాలలో పనిచేస్తున్న శ్రమజీవులకు 10 గంటల పని చేయించుకో వచ్చు సవరణ కేంద్ర ప్రభుత్వం చేసింది.శ్రమ దోపిడిని తీవ్రం చేసింది వేతనాలు తగ్గింపు ఉద్యోగ భద్రత లేకపోవడం సామాజిక భద్రత ఏర్పడింది మేడే స్ఫూర్తికి విఘాతం కలుగుతుంది. దేశాల లో ఉన్నటువంటి కార్మికకర్షకుల జీవనోపాధిపైన ఆర్థిక ఒత్తిడికి గురయ్యే విధంగా ఈపాలకులు వ్యవహరిస్తున్నారని,ఈ దృశ్చర్యలకు వ్యతిరేకంగా ఈ పాలకుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం పనిచేయాలని సామ్రాజ్య వాదం పాలిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కార్మిక శక్తులు మేడే కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని,కార్మికుల ఐక్యతను చాటుకోవాలని మన హక్కులు సాధించుకోవడం కోసం అహర్నిశలు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లింగన్న,ఆశన్న,రవి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్‌లో పోషణ్ పక్వాడా కార్యక్రమం



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం లక్ష్మీపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఆకుకూరలు, పండ్లు, పప్పుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. పిల్లల్లో పోషకాహార లోపం నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అంగన్‌వాడీ టీచర్లు వివరించారు. అనంతరం పిల్లల కు పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్న రాజ్‌కుమార్, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు విజయ లక్ష్మి, రత్నమాల, స్థానిక మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## కెరమెరి మండల బీజేపీ అధ్యక్షుని తండ్రి కన్నుమూత



**కెరమెరి, ఏప్రిల్ 23:** కెరమెరి మండల బీజేపీ అధ్యక్షులు సెడ్మకి తుకారాం గారి తండ్రి, చిన్న సాకడ గ్రామస్తులు సెడ్మకి జంగు (70) బుధవారం రాత్రి 10:30 గంటలకు అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న పలువురు రాజకీయ నాయకులు, గ్రామస్తులు, బంధుమిత్రులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. జంగు గారు గ్రామంలో మంచి వ్యక్తిగా, అందరితో కలివిడిగా ఉండేవారని గ్రామస్తులు స్మరించుకున్నారు.

**అంత్యక్రియలు నేడు:**

మృతుని అంత్యక్రియలు నేడు అనగా గురువారం, తేది 23-04-2026 ఉదయం 11:00 గంటలకు స్వగ్రామమైన చిన్న సాకడలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జంగు గారి మృతి పట్ల మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన అమృత



**జైపూర్ ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని రామారావు పేట గ్రామానికి చెందిన చిప్పకుర్తి అమృత రాణి జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ప్రతిభ చాటింది, గౌరీదొడ్డి లోని ఎస్సీ గురుకుల బాలికల కళాశాలలో చదువుతున్న ఆమె ఆల్ ఇండియా స్థాయిలో మంచి ర్యాంకు సాధించి జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత పొందింది. ఈ కళాశాల నుంచి మొత్తం 104 మంది విద్యార్థినులు పరీక్షకు హాజరుకాగా,59 మంది అడ్వాన్స్‌కు అర్హత సాధించడం విశేషం. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లోని విద్యార్థుల్లో సుమారు 441 మంది జేఈఈ అడ్వాన్స్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ నరసయ్య అమృత రాణి,ఆమె తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించారు.

## కలెక్టరేట్లో ఘనంగా మహర్షి భగీరథ జయంతి వేడుకలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 23 ,( ప్రజాజ్యోతి ).కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గురువారం, భగీరథ మహర్షి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా పలువురు అధికారులు, నాయకులు భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు మాట్లాడుతూ మహర్షి భగీరథ మహర్షి గొప్పతనం, విశేషాలను వివరించారు. ఈ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎల్డిఎం రామ్ గోపాల్, పలువురు సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ట్రెజరీ అధికారి ని టిఎన్జిఓ నాయకులు



అదిలాబాద్ టౌన్, ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి ) అదిలాబాద్ పట్టణంలో ఇటీవల అసిస్టెంట్ ట్రెజరీ అధికారిగా ( ఎఫ్. ఎ.సి) పదవి బాధ్యతలు స్వీకరించిన పి.వి.రమణ చారి ను జిల్లా ట్రెజరీ కార్యాలయంలో అదిలాబాద్ జిల్లా టీఎన్జీవో యూనియన్ ఆధ్వ ర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఉద్యోగుల సమస్యలపై చర్చిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. వివిధ డిపార్టెంట్ల బిల్లులు సత్వరమే పాస్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి ఏ. నవీన్ కుమార్, టీఎన్జీవో కేంద్ర సభ్యులు తిరుమల రెడ్డి, జిల్లా సభ్యులు, చంద్ర మోహన్ రెడ్డి,యస్ రాజేశ్వర్, అదిప నారాయణ, రవి, అదిలాబాద్ రూరల్ తాలూకా అధ్యక్షులు అసురీ ప్రవీణ్, అర్బన్ కార్యదర్శి కె. అరుణ్ కుమార్ సభ్యులు , దుర్గయ్య, సోహైల్, శ్రీనివాస్, నవీన్ కుమార్ , కలీశీ, అఖిల్ వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## నర్సరీల పట్ల నిర్లక్ష్యం వద్దు

ఇన్చార్జి ఎంపీడీవో సల్మాన్ రాజ్



లోకేశ్వరం ఏప్రిల్ 23( ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మక చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయా లంటే నర్సరీల పట్ల నిర్లక్ష్యం చేయకూడదని ఇన్చార్జి ఎంపీడీవో సాల్మన్ రాజు అన్నారు గురువారం రోజున మండలంలోని వాట్వోలి అబ్దుల్లాపూర్ జోహార్పూర్ గ్రామాలలో నర్సరీలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో ఎల్లప్పుడూ ఇద్దరు మనుషులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని నీటి సౌకర్యం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని మొక్కలు ఎండిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత పంచాయతీ సిబ్బంది అని ఆయన అన్నారు నర్సరీలను పరిశీలించిన అనంతరం సంతోషం వ్యక్తం చేశారు ఈయన వెంట పిల్ల అసిస్టెంట్ అంజన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి రాజు నాయకులు భోజన్న తదితరులు పాల్గొన్నారు

## బెజ్జూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ మంజూరు చేసిన

చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డికు, కృషిచేసిన ఎమ్మెల్సీ దండే విఠల్, చిత్రపటాలకు

పాలభిషేకం చేసిన బెజ్జూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జిల్లా నాహిర్ అలీ:



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గం లోని బెజ్జూర్ మండలంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య రేవంత్ రెడ్డి, కృషి చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ చిత్రపటాలకు బెజ్జూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాలాభిషేకం చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాహిర్ అలీ అనంతరం వారు మాట్లాడుతూ. డయాలసిస్ సెంటర్ కిడ్నీ సమస్యలతో బాధ పడుతున్న పేషంట్ల కు ఒక వరమని అన్నారు. ఈ సెంటర్ మారుమూల బెజ్జూర్ మండలం ప్రాంతాన్ని మంజూరు చేయడంలో శాయశక్తుల కృషి చేసిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షురాలు సుగుణక్క, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విటల్ లకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

## పిచర లో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



నేరడిగొండ ఏప్రిల్ 23 ప్రజాజ్యోతి: పీచర గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. గ్రామస్తుల చిరకాల కోరికను నెరవేరుస్తూ, గ్రామంలో కొత్తగా చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం గ్రామ సర్పంచ్ బైరి లింగవ్వ రాజేందర్ అధికారికంగా ప్రారంభించారు.సుమారు రూ. 3 లక్షల నిధులతో నిర్మించనున్న ఈ రోడ్డు పనులకు సర్పంచ్ కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. నాణ్యతతో, నిర్ణీత సమయంలోగా రోడ్డు పనులను పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయ కులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బుధవారం వాయిదా పడిన భైంసా ప్రజావాణి నేడు కొనసాగింపు



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 23 ,(ప్రజాజ్యోతి )అనివార్య కారణాల వల్ల బుధవారం వాయిదా పడిన భైంసా ప్రజావాణి కార్యక్రమం, నేడు భైంసా క్యాంపు కార్యాల యంలో యథావిధిగా కొనసాగ నుంది. జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల నేడు భైంసా క్యాంపు కార్యా లయంలో ప్రజల ఫిర్యాదులు స్వీకరిస్తారు. ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించ గలరు.

## ఆర్కే-ఎన్టీలో గని వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల



మంచిర్యాల,ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి): మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-ఎన్టీ గనిలో సీఐటీయూ ఆధ్వర్యంలో "విద్యుత్ సౌధ వద్ద ధర్నా" వాల్ పోస్టర్‌ను గురువారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి పిట్ సెక్రటరీ పెరుక సదానందం అధ్యక్షత వహించగా, బ్రాంచ్ కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి సంస్థకు జెన్కో, ట్రాన్స్కో మరియు ఎన్టీపీపీ ద్వారా సరఫరా అయ్యే విద్యుత్ వినియోగా నికి సంబంధించిన బొగ్గు బకాయిలుగా రాష్ట్ర ప్రభుత్వం సుమారు 46 వేల కోట్లను చెల్లించాల్సి ఉందన్నారు. ప్రతి సంవత్సరం సింగరేణి సంస్థ నుంచి సీఎస్ఆర్, డీఎంఎఫ్టీఈ నిధుల రూపంలో ప్రభుత్వాలు వసూళ్లు చేస్తున్నప్పటికీ, సంస్థకు రావలసిన బకాయిలను చెల్లించకుండా సింగరేణిని నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.సింగరేణి సంస్థకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28వ తేదీన విద్యుత్ సౌధ వద్ద నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిట్ నాయకులు సందీప్, ప్రతాప్, లింగమూర్తి, వంశీకృష్ణ, రమేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలంకలో దంబుల్లా టెంపుల్‌ను సందర్శించిన ఇంద్రకరణ్ రెడ్డి శ్యామ్ నాయక్ దంపతులు

ప్రపంచ శాంతి కోసం పూజలు: మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి శ్యామ్ నాయక్

బుద్ధుడి బాటలో నడవాలి: ఇంద్రకరణ్ రెడ్డి శ్యామ్ నాయక్ దంపతులు



ఆసిఫాబాద్ ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి తెలంగాణ మాజీ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్ దంపతులు శ్రీలంక పర్యటనలో భాగంగా ప్రముఖ బౌద్ధ క్షేత్రమైన దంబుల్లా గోల్డెన్ టెంపుల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆలయ ప్రాంగణంలో గౌతమ బుద్ధుడిని దర్శించుకుని ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన ఈ చారిత్రక గుహల యాల విశేషాలను, అక్కడి శిల్పకళ ను ఆసక్తిగా పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన గౌతమ బుద్ధుడి బాటలో నడుస్తూ సర్వ మానవాళి సుఖశాంతుల తో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఆధ్యాత్మికతకు, చారిత్రక ప్రాధాన్యతకు నిలయమైన ఈ క్షేత్రం తమకు ఎంతో ప్రశాంతతను కలిగించింది ని పేర్కొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 23 ,( ప్రజాజ్యోతి )**:ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం సంక్షేమ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్మల్ గ్రామీణ మండలం, ద్యాంగాపూర్ ప్రభుత్వ బాలుర ఆశ్రమం ఉన్నత పాఠశాలలో విద్యార్థుల, పోషకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.కార్యక్రమానికి వచ్చిన కలెక్టర్ కు అధికారులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ముందుగా పాఠశాలలోని సరస్వతి అమ్మవారి విగ్రహానికి కలెక్టర్, అధికారులు, పోషకులు కలిసి పూజలు చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంక్షేమ వారోత్సవాలు నిర్వహించుకుంటున్నామని అన్నారు. పోషకులు, తల్లిదండ్రుల సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఈ సమావేశాల వల్లనే పాఠశాల ప్రగతి ఆధారపడి ఉంటుందన్నారు. విద్యార్థుల ప్రగతి వివరాలు కూడా ఈ సమావేశాల వల్ల తల్లిదండ్రులకు తెలుస్తాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కలవడం వల్ల పాఠశాల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఆస్కారం ఉంటుందన్నారు. విద్యార్థులు అందరూ సెలవులు ముగియగానే సమయానికి పాఠశాలకు రావాలని అన్నారు. తల్లిదండ్రులు ఈ విషయంలో చొరవ చూపాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రహరీ గోడ సమస్య తొలగిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల నీటి సౌకర్యానికై బోరు వేస్తామని చెప్పారు.ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు అన్ని నైపుణ్యాలు, అర్హతలు ఉన్న ఉపాధ్యాయులతో విద్యాబోధన అందించబడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని వివరించారు. కామన్ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న పిల్లలందరూ చదువులు, ఆటల్లో అద్భుత ప్రతిభ చాటుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు.పాఠశాల విద్యార్థులకు వార్షిక ప్రగతి నివేదికలు అందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన, క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి, బహుమతులు, జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ అంబాజీ, డీఈవో భోజన్న, సిపిఓ జీవరత్నం, తహసిల్దార్ ప్రభాకర్, ప్రధానోపాధ్యాయురాలు శైలజ, గ్రామసర్పంచ్, ఉప సర్పంచ్ లు నవీన్, హరీష్, ఇతర అధికారులు, విద్యార్థుల పోషకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉట్నూర్ లో కొనసాగుతున్న సమ్మె

**ఆగిన ఆర్టీసీ రథచక్రాలు ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు**



**ఉట్నూర్ ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల, కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఉట్నూర్ ఆర్టీసీ డిపో ముందు ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం రెండో రోజు చేరుకుంది. ఈ సమ్మెలో ఆర్టీసీ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని అన్నారు. ఈ సమ్మెలో పలు నినాదాలు చేశారు. ప్రభుత్వం డిమాండ్లను పరిష్కరించే వరకు తగ్గేదే లేదని ఎన్ని కష్టాలైనా నిరవధిక సమ్మె కొనసాగిస్తామని ఆర్టీసీ ఉద్యోగ సంఘ నాయకులు పేర్కొన్నారు. గత రెండు రోజులుగా ఉట్నూర్ ఆర్టీసీ డిపో నుండి ఆర్టీసీ బస్సులు నడవకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వపరంగా ప్రైవేటు బస్సులను ప్రైవేట్ డ్రైవర్లు కండక్టర్లతో గంటకు ఒకటి రెండు నడపడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఉట్నూర్ డిపో నుండి ఒక బస్సు కూడా బయటకు వెళ్లకుండా ఉద్యోగులు కార్మికులు పగడ్బందీగా నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. చాలామంది ప్రయాణికులు ఉట్నూర్ బస్టాండ్లో బస్సుల కోసం గంటల తరబడి వేచి చూస్తూ ఇబ్బందులు పడుతున్నారు అత్యవసర పరిస్థితిలో ప్రయాణికులు కొందరు ప్రైవేటు వాహనాల్లో ప్రయాణం చేస్తున్నారు. ఆర్టీసీ ఉద్యోగులు మాత్రం తగ్గేదే లేదని నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు. ఈ నిరవధిక సమ్మెలో ఆర్టీసీ ఉద్యోగుల సంఘం నాయకులు సిహెచ్ గబ్బర్ సింగ్, సంగీత, ఎంఏ బేగ్, కేశవ్ ఉషా తాయి, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో నాణ్యత పాటించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్** ఉపాధి పనుల్లో నాణ్యత పాటించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం తాంసి మండలం పొన్నారి గ్రా మ శివారులో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రా మీణ ఉపాధి హామీ పథకం పూడికతీత పనులను క్షేత్రస్థా యిలో పరిశీలించి, మస్టర్ రోల్స్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తుల కల్పన జరగాలని, పనుల నిర్వహణలో ఎక్కడా రాజీ పడకూడదని ఇంజ నీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. కూలీలు చేసిన పనికి తగిన వేత నం అందేలా కొలతలు ఖచ్చితంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎండ తీవ్రత పెరుగుతున్నందున కూలీలు అస్వస్థతకు గురికాకుండా తగిన జాగ్ర త్తలు తీసుకోవాలని, ఎండల తీ వ్రత దృష్ట్యా ప్రతి పని ప్రదేశం లో నూ నీడ సౌకర్యం, మంచి నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటు లో ఉంచాలని అధికారులకు సూచించారు. పనుల పరిశీలనలో భా గంగా కూలీలతో ముఖాముఖి మాట్లాడుతూ, పని ప్రదేశంలో మీకు కావాల్సిన సౌకర్యాలు అందుతున్నాయా? సకాలంలో వేత నాలు జమ అవుతున్నాయా అనిఅడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ స్వయంగా కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల ను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో డిఆర్డీఓ రవీందర్, మండల అభివృద్ధి అధికారి మోహన్ రెడ్డి, తహశీల్దార్ ల క్ష్మీ, సర్పంచ్ భీమన్న, ఏపీఓ విజయ, టెక్నికల్ అసిస్టెంట్ పుష్ప, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు రచించిన 'మోదుగ మొగ్గలు' పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 23, (ప్రజా జ్యోతి)** ప్రతి విద్యార్థి పుస్తక పఠనం అలవర్చుకుని రచయితగా ఎదగాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. గురువారం తాంసి మండలం పొన్నారి గ్రా మంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యా ర్థుల రచించిన గేయాల సంపుటి 'మోదుగ మొగ్గలు(పొన్నారి పిల్లల గేయాలు) పుస్తకాన్నిక లెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల్లో అద్భుతమైన ప్ర తిభ ఉంటుందని, వారి ఆలో చనలకు అక్షర రూపం ఇచ్చి 'మోదుగ మొగ్గలు' వంటి పుస్త కాలను తీసుకురావడం అభి నందనీయామని కొనియాడారు. పుస్తకపఠనం వలన పిల్లల్లో ఊహాశక్తి, పఠనాసక్తి పెరుగుతాయన్నారు. నేటి డిజిటల్ యుగంలో పిల్లలు పుస్తక పఠనానికి దూరం కాకూడదని, బాధ్యతగా తల్లిదం డ్రులు పిల్ల లపై దృష్టి సారించాలన్నారు. సరళమైన గేయాల ద్వారా భాషపై పట్టు సాధిస్తూ, ప్రతి విద్యార్థి ఒక రచయితగా ఎదగా లని ఆకాంక్షించారు. మారు మూల గ్రామంలోని విద్యార్థుల కోసం ఇలాం టి వినూత్న ప్రయత్నం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రత్యే కంగా ప్రశంసించారు. అనంతరం క లెక్టర్ విద్యార్థుల చేత పుస్తకం లోని గేయాలను చదివించి వారి మేధాశక్తిని పరీక్షించి అభి నందించారు. ఈ కార్యక్ర మంలో డిఆర్డీఓ రవీందర్, ఏం ఈఓ శ్రీకాంత్, మండల నోడల్ అధికారి రాజాశంకర్, ప్రధానో ద్యాయులు సుజాత, ఎఎంఓ లక్ష్మణ్, అసిస్టెంట్ ఆఎంఓ అజయ్ ఉపాధ్యాయులు సరిత, సర్పంచ్, విద్యాశాఖ అధికా రులు, సిబ్బంది విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలి.

**గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతావత్ రాందాస్**



**ఉట్నూర్, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం వెంటనేఆర్టీసీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతావత్ రాందాస్ డిమాండ్ చేశారు. గురువారం ఉట్నూర్ లోని బస్టాండ్ ఎదుట ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఆర్టిసి కార్మికులకు రెగ్యులరేషన్ చేస్తామని ప్రభుత్వంలో విలీనం చేసి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న హామీలు అమలు కాలేదన్నారు. ఇప్పటికన్నా తక్షణమే ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగుల సంఘం నాయకులు సిహెచ్ గబ్బర్ సింగ్, ఎం ఏ బిగ్, సంగీత, కేశవ్, ఉష తాయి ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

## 11వ వార్డు కౌన్సిలర్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం ను సన్మానించిన బ్రాహ్మణ సంఘం



**ఖానాపూర్ ఏప్రిల్ 22( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మున్సిపాలిటీ పదకొండవ వార్డు కౌన్సిలర్ మాజీ మున్సిపల్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రాజురా సత్యంను బ్రాహ్మణ వైదిక సంఘం సన్మానించింది గురువారం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నిమ్మగడ్డ సందీప్ శర్మ ఆధ్వర్యంలో సభ్యులు ఆనంద్ శర్మ విష్ణుభట్ల రాఘవ శర్మ మున్నా పిస్పాటి రేవంత్ శర్మ నిమ్మగడ్డ శరత్చంద్ర శర్మ అభిషేక్ సంతోష్ శర్మలతోపాటు వెంకటేష్ తదితరులు పాల్గొని చైర్మన్ దంపతులు చిన్నం శైలజ,సత్యం (రాజురా సత్యం) లను ఘనంగా సన్మానించి పండిత ఆశీర్వాదాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు భవిష్యత్తులో వేద పండితుల ఆశీర్వాదాలు ఉండాలని సత్యం దంపతులు కోరారు

## మంత్రి తుమ్మల నాగేశ్వర రావును కలిసిన సోయం బాపూరావు

**జొన్నల కొనుగోలు ప్రారంభిం చాలని వినతి**



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 23, (ప్రజా జ్యోతి)**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటిం గ్, సహకార శాఖ మంత్రి తు మ్మల నాగేశ్వరరావును మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమి తి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు గురువారం హైద రాబాద్‌లోని ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలి శారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని రైతాంగ సమస్య లు, గిరిజన ప్రాంతాల అభివృ ద్ధిపై మంత్రితో సుదీర్ఘంగా చ ర్చించారు.ఈ సందర్భంగా సో యం బాపూరావు మాట్లాడు తూ రాష్ట్ర వ్యాప్తంగా జొన్నల కొనుగోలు ప్రక్రియను తక్షణమే ప్రారంభించి రైతులకు అండ గా నిలవాలని మంత్రిని కోరా రు. ముఖ్యంగా వెనుకబడిన బోథ్ నియోజకవర్గంలో ఆదివాసీల జనాభా అధికంగా ఉందని, ఆ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని విన్నవించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, అకాల వర్షాలు, ఇతర సమ స్యలతో నష్టపోయిన రైతుల ను ఆదుకోవాలని కోరారు.సోయం బాపూరావు విజ్ఞప్తిపై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సానుకూలంగా స్పం దించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా జొన్నల కొనుగోలుపై తగిన చర్యలు తీసుకుం టామని, గిరిజన ప్రాంతాల అ భివృద్ధికి నిధుల మంజూరుపై హామీ ఇచ్చారని బాపూరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేమ శ్రీకాంత్ సన్మానం



**ఉట్నూర్, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి)** అదిలాబాద్ బార్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కేమ శ్రీకాంత్ ను వారి కార్యాలయంలో గురువారం బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్, సోషల్ మీడియా జిల్లా నాయకులు బాబా టైగర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షుడు దరణి రాజేష్ మాట్లాడుతూ, బార్ అసోసియేషన్‌కు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి న్యాయవాదుల సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా కృషి చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండ కడుతూ తెలంగాణ ప్రజల పక్షాన సోషల్ మీడియా వేదికగా పోరాటం చేస్తున్న బి ఆర్ ఎస్ కార్యకర్తల పై కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్నటువంటి అక్రమ కేసుల పై ఎప్పటికప్పుడు స్పందిస్తూ కార్యకర్తల పక్షాన నిలబడాలని ధరణి రాజేష్ కోరినట్లు ఆయన తెలిపారు.

## మొక్కజొన్న కొనుగోలు ఉపకేంద్రం ఏర్పాటు చేయాలని వినతి



**సారంగాపూర్, ఏప్రిల్ 23,ప్రజా జ్యోతి** యాకర్‌పల్లి గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు ఉప కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ వడ్లకొండ దివ్య నవీన్ ఆధ్వర్యంలో రైతులు బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రం సారంగాపూర్‌లో కొనుగోలు కేంద్రం ఉన్నప్పటికీ తమ గ్రామం 4 కి.మీ దూరంలో ఉండడంతో రవాణా ఖర్చులు భరించలేక దళారులకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నామని రైతులు వాపోయారు. యాకర్‌పల్లి గ్రామంలో ఈ సీజన్‌లో 350 ఎకరాలలో మొక్కజొన్న సాగు చేశారని, సుమారు 40 లారీల పంట దిగుబడి వస్తుందని సర్పంచ్ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఉప కేంద్రం ఏర్పాటుకు అవసరమైన విలేజ్ ల్యాండ్ గ్రామంలో అందుబాటులో ఉందని, షెడ్, విద్యుత్, తాగునీటి వసతి కల్పించేందుకు గ్రామ పంచాయతీ సిద్ధంగా ఉందని తెలిపారు.రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని యాకర్‌పల్లిలోనే ఉప కేంద్రం మంజూరు చేసి ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అనివార్యమైన వారికి బదిలీలు అవకాశం కల్పించాలి

**టి జి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు జాదవ్ రవీందర్**



**ఉట్నూర్, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి )**జనగణనకు నియమితులైన ఉపాధ్యాయులు ఇప్పటికే నాలుగ్గేళ్ల సర్వీసు పూర్తయిన వారు, బది లీలు అనివార్యమైన వారికి బదిలీలో అవకాశం కలిపించాలని టీజీ పిటిఎఫ్అదిలాబాద్అధ్యక్షులుజాదవ్ రవీందర్ ప్రభుత్వానికి కోరారు. ఆయన నాయకులతో కలిసి మాట్లాడుతూ అలాగే.ప్రమోషన్లతో కూడిన బదిలీలు నిర్వహించాలని. డిమాండ్చేశారు.ఉపాధ్యాయులకు అందరికీ ప్రమోషన్లతో పాటు బదిలీలు నిర్వహించాలని. కట్ ఆఫ్ తేదీని జూలై 31 గా పరిగణించాలని. ఈ ప్రమోషన్లో అయినా పది వేల కొత్త పి ఎస్ హెచ్ ఎం ల పోస్టులు మంజూరు చేసి, వాటిని సీనియారిటీ ప్రకారం బీఈడీ, డి ఈ డి వారితో భర్తీ చేయాలని . ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అయన వెంటనే ఉట్నూరు మండల అధ్యక్షుడు. జాదవ్ పవన్ లాల్. అశ్విన్ కుమార్ జాటోత్. హిరామన్. పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో ప్రమాదం: మహిళా కూలీకి తీవ్ర గాయం



**నేరడిగొండ, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):**మండలంలోని బొరిగాం గ్రామంలో గురువారం ఉదయం ఉపాధి హామీ పనులు నిర్వహిస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మహిళా కూలీ అంగూరి భాయ్ జాదవ్ రోజువారీ పనుల్లో భాగంగా పొలానికి వెళ్లింది. పని ప్రదేశంలో ఉండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడిపోవడంతో ఆమె ఎడమ కాలు ఎముక విరిగి తీవ్రంగా గాయపడింది. బాధితురాలు నొప్పితో కేకలు వేయడంతో తోటి కూలీలు వెంటనే అక్కడికి చేరుకొని ప్రాథమిక సాయం అందించారు. అభినందనలు అందుకున్న 108 సిబ్బంది ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందిన కొద్ది నిమిషాల్లోనే 108 సిబ్బంది ఈఎంటీ సంతోష్, పైలట్ ప్రశాంత్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితురాలి పరిస్థితిని గమనించిన సిబ్బంది, గాయపడిన కాలు కదలకుండా తక్షణ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం ఆమెను నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆపద సమయంలో తక్షణమే స్పందించి బాధితురాలిని ఆసుపత్రికి చేర్చిన 108 సిబ్బందిని గ్రామస్తులు, తోటి కూలీలు ప్రత్యేకంగా అభినందించారు.

# ఉద్ధృతం అవుతున్న ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె

**తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు బస్సులు కోసం బారులు తీరుతున్న జనం**

**ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వివిధ పార్టీ ల నాయకుల డిమాండ్**

**సమస్యలు వెంటనే పరిష్క రించాలి అదిలాబాదులో ఆర్టీసీ కార్మికుల ఆందోళన**

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 23, (ప్రజా జ్యోతి)**రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మి కులు, ఉద్యోగులు ఎదుర్కొం టున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికులు చేస్తు న్న సమ్మె రెండవ రోజుకు చేరుకుంది దీంతో ప్రయాణికులు ప్రజలు అనేక ఇక్కట్లకు గుర వుతున్నారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని ఆర్టీసీ కార్మి కులు హెచ్చరించడంతో ప్రజలు,ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం తో మహిళలు పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాలకు ప్రయాణం చేయడం కోసం బస్టాండ్‌లకు పరుగులు తీస్తూ బస్సులు లేకపోవ దం వల్ల వెనక్కి మల్లుతున్నారు. బస్సుల కోసం ఉదయం నుండి సాయంత్రం వరకు బస్టాండ్‌లో నిరీక్షించి బస్సులు రాకపోవడంతో నిరీక్షించి వెనక్కి వెళ్ళిపోతున్నారు. దీంతో ప్రజలు వివిధ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఉచిత బస్సు సౌకర్యానికి అలవాటు పడ్డ మహిళలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ఇక సాఫీగా ఉచితంగా ప్రయాణం చేసిన మహిళలు ప్రభుత్వం కు శాపనార్థాలు పెడుతు న్నారు. ఇంతకాలం ఉచితంగా ప్రయాణం చేసిన మహిళలు సమ్మె కారణంగా బస్సులు లేకపోవడంతో ప్ర భుత్వాన్ని దూషిస్తున్నారు. ఆర్టీసీ కార్మికులు తమ ఆందో ళనను మరింత ఉధృతం చేశారు. గురువారం రెండవ రోజు కు చేరుకోవడంతో ఆర్టీసీ కార్మికులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నిర్మల్, ఆసిఫాబాద్, మంచిర్యాల కేంద్రాలలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. బస్సు డిపోల ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. దీంతోపాటు పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడలి అయిన కలెక్టర్ చౌక్ లో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. రోడ్డుపై బైఠా యించి తమ సమస్యలు పరి ష్కరించాలని డిమాండ్ చేశా రు. సమస్యలు పరిష్కరించే వరకు తమ ఆందోళన కొన సాగిస్తామని, తాము ఒక్కరు కూడా విధులకు హాజరయ్యే ప్రసక్తే లేదని, సమ్మెను యధా విధిగా కొనసాగిస్తూనే



ఉంటా మని, ప్రభుత్వం ఖే శరతుగా దిగివచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే సమ్మెను, ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం తమ సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ఎన్ని కుట్ర లు పన్నినా తాము వెనుకడుగు వేసేది లేదని, సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుతూ ఉంటామని హెచ్చరించారు. వరంగల్ ల్లో ఓ ఆర్టీసీ డ్రై వర్ ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకోవడం, ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్ దంతో ఆర్టీసీ కార్మికులు మరింత ఆందోళన ఉధృతం చే శారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలపై స్పందించాలని కోరారు. ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యలను ప్రభుత్వం ప్రే రేపించవద్దని, తక్షణమే సమ స్యలు పరిష్కరించాలని డి మాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికు లు చేపడుతున్న సమ్మెవల్ల ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు 600 బస్సులకు పైగా డిపోలకే పరి మితమయ్యాయి. ఎటు కదల లేకపోతు న్నాయి. అయినప్పటికీ ప్ర త్యామ్నాయ మార్గాలకు ప్ర భుత్వం, ఆర్టీసీ అధికారులు ప్రయ త్నిస్తున్నప్పటికీ అవి సత్ఫలితాలను ఇవ్వలేకపోతు న్నాయి. ప్రయాణికుల రద్దీ కారణంగా ఆర్టీసీ అధికారులు పోలీసు బందోబస్తుతో ఒక్కొ కృతి బస్సులను విడుదల చేస్తున్నారు. అయినప్పటికీ ఆ బస్సులలో టికెట్లు ఎవరు కూ డా తీసుకోకుండా పురుషులు సైతం ఉచితంగా ప్రయాణిస్తు న్నారు. దీంతో టాప్ పై ఎక్కి గేటు పై వేలాడుతూ ప్రయాణి స్తున్నారు. ప్రయాణికులకు తగ్గట్టుగా బస్సులు లేకపోవ దం వల్ల ప్రజలు, మహిళలు అనేక ఇక్కట్లకు గురవుతు న్నారు.

# తాంసి మండల ఆదివాసి గ్రామాలలో పర్యటించిన ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి

**వేసవి కాలం ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పిలుపు**

**తాంసి, ఎప్రిల్ 23, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలో గురువారం ఆదివా సి సేన తెలంగాణ రాష్ట్ర అధ్య క్షుడు కోవ దౌలత్ రావు మో కాశి పర్యటించారు. మండలం పరిధిలో గల అంబుగాం, లింగూడ, ఆట్నం గూడ, గిర్గాం ఆదివాసి గ్రామాలలో ఆదివా సిసేన తెలంగాణ రాష్ట్ర అధ్య క్షులు కోవ దౌలత్ రావు మొకాశి, కుర్సెంగ దత్తు, కటోడల్ తో కలిసి పర్యటించారు.గ్రామ పటేల్‌లు, సర్పంచులు తమ తమ గ్రామాల సమస్యలను ఆయనకు వివరించినట్లు ఆ యన తెలిపారు. ముఖ్యంగా మిషన్ భగీరథ నీరు నెలల తరబడి రాకపోవటం వలన తీ వ్రనీటి ఎద్దడిని ఎదుర్కొంటు న్నట్లు ప్రజలు తన దృష్టికి తెచ్చినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా అంబుగాం ఏజె న్సీ గ్రామమైనప్పటికీ అధికారులు ఏజెన్సీ సర్టిఫికెట్లు ఇవ్వటం లేదని, అంబుగాం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆత్రం యశ్వంత్ రావు వాపోయారు. గిరిగాం, ఆట్నం గూడ, లింగుడ గ్రామాల ప్రజలు వారి గ్రామాలను ఏజెన్సీ గ్రామాలుగా మార్చటానికి కృషి చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దౌలత్‌రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని ప్రజలు జాగ్రత్తలు పా టించాలని, తప్పనిసరి అయి తేనే



బయటకు వెళ్ళాలని, బయటకు వెళ్లినప్పుడు తలకు రుమాలు తప్పకుండా వాడా లని, నీరు సాధ్యమైనంత వరకు ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించినట్లు, అదేవిధంగా ప్రత్యామ్నాయ పద్ధతులలో అధికారులు నీటిని అందించే విధంగా సర్పంచు ం కృషి చేయాలని చెప్పిన ట్లు ఆయన తెలిపారు. అం బుగాం గ్రామ పెద్ద అడవి నుండి తెచ్చిన తునికి పండ్లను దౌలత్ రావుకు బహుమానంగా యిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆదివాసి సేన తాంసి మం డల అధ్యక్షులు నైతం తుకారాం, నాయకులు కుర్సెంగ గజానన్ గ్రామ పటేల్‌లు ఆత్రం సంతోష్, దుర్వ గంగాధర్, కుర్సెంగ మాణిక్ రావు, దుర్వ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

**హై స్కూల్ పోషకుల సమావేశంలో**

**సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి**



**ఖానాపూర్ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ పోషకుల సమావేశం ప్రధానోపాధ్యాయురాలు ఆసురి రమాదేవి ఆధ్వర్యంలో గురువారం జరిగింది కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉన్నత స్థాయికి ఎదగాలని సందర్భంగా కోరారు సమావేశంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రగతి పత్రాలనుఅందచేశారు ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ గంగరాజు గ్రామపంచాయతీ వార్డు సభ్యులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు శుక్రవారం నుండి సెలవులు ఉన్నందున క్రమశిక్షణతో మెలిగి గురువులు నేర్పిన పాఠాలను నెమరేసుకొని వేసవి సెలవుల్ని ఆనందం గడపాలని సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి కోరారు

## జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిలను మర్యాదపూర్వకంగా కలిసిన

**ఖానాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ సోయాబ్ హుసేన్**



**ఖానాపూర్ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ పట్టణ మున్సి పల్ వైస్ చైర్మన్ సోయాబ్ హుసేన్ గురువారం నిర్మల్ జిల్లా పోలీస్ బాస్ ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిలను మర్యాదపూర్వ కంగా కలిసి సన్మానించారు శాంతి భద్రతల పరిరక్షణలో నిర్మల్ జిల్లాలకు సేవలందిస్తున్న ఎస్పీ ఖానాపూర్ పట్టణ మున్సిపాలి టీలో సైతం శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు వైస్ చైర్మన్ తో పాటు మైనార్టీ నాయకులు నసీర్ అహ్మద్ మహరాజ్ తదితరులు పాల్గొన్నారు

## డిగ్రీ కళాశాలలో తల్లిదండ్రులు అధ్యాపకుల సమావేశం




**ఆదిలాబాద్ టౌన్, ఎ ప్రిల్ 23, (ప్రజా జ్యో తి)** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక వా రోత్సవంలో భాగంగా నాలుగవ రోజు ఆది లాబాద్‌లోని గిరిజన డిగ్రీ కళాశాలలో తల్లిదండ్రులు, అధ్యాపకు ల సమావేశం విజయ వంతంగా నిర్వహించారు.ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం తల్లిదం డ్రులు, అధ్యాపకుల మధ్య పరస్పర సంబంధాలను బలోపేతం చేయడం, విద్యార్థుల విద్యా ప్ర గతిని, సమగ్ర అభివృద్ధిని మెరు గుపరచడం అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక వారోత్సవం అబ్జర్వర్, పిన్ పాయింట్ ఆఫ్ సర్‌గా నియమించబడిన అ ధికారి కె. పద్మావతి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శివకృ ష్ణ, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో కళాఅకాడ మీ' ప్రారంభోత్సవం



ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 23, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక టీచర్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కళా అకాడమీ' ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ అకాడమీలో గ్రాఫిక్ డిజైనింగ్, డిజిటల్ మార్కెటింగ్, వీడియో ఎడిటింగ్, ఆర్టిఫి షియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత కోర్సుల్లో శిక్షణ ఇవ్వ నున్నారని నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక ప్రతిభను వెలికి తీసేందుకు, యువతలో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ఇటువంటి శిక్షణా కేంద్రాల అవసరం ఎంతైనా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అకాడమీ నిర్వాహకుల చొర వను ఆయన ప్రత్యేకంగా అభి నందించారు. ఈ కార్యక్ర మం లో రోషన్ కేంద్రే, గణేష్ కేంద్రే, వైష్ణవి, ఇతర ప్రముఖులు, ఫ్యాకల్టీలు, విద్యార్థులు, తది తరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులు మానవత దృక్పథంతో ఆలోచించాలి

**డీసీసీ అధ్యక్షుడు డా నరేష్ జాదవ్**





ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 23, (ప్రజా జ్యోతి) ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, సమ్మె కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మానవతా దృక్పథంతో కార్మికుల సహకరించాలని డిసిసి డా నరేష్ జాదవ్ అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మె సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ కి వెళ్లి ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపారు. చర్చల్లో భాగంగా కార్మికులతో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా కార్మికుల సమస్యలను పరిష్కరించ డానికి తన వంతు కృషి చేస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ వేసవి కాలంలో ప్రజలను ప్రయాణికులను ఇబ్బంది పడ కుండ ఆర్టీసీ కార్మికులు సహక రించాలని ఈ సందర్భంగా ఆ యన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సం జీవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపా ధ్యక్షులు దీపక్ రావు, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ బెజ్జంకి అనిల్, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మల్యాల కరుణాకర్, కిషోర్ పాషా, దౌలత్ రావు, రాదేశ్యాం, కాంగ్రెస్ నాయకు లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులు విధుల్లో చేరాలి

**కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది శ్రీనివాస రెడ్డి విజ్ఞప్తి**



ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 23, (ప్రజా జ్యోతి) తెలంగాణ ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందని విద్యా ర్థులు ప్రయాణీకుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని సమ్మె విరమించాలని ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివా స రెడ్డి కోరారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణాలో ప్రభుత్వం ఏర్ప డటానికి కార్మికులు కూడా సహకారం అందించారని అన్నారు. కాని సమ్మె కారణంగా విద్యార్థులు ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. త్వరలో సమస్యలు పరిష్కరించబడతాయని ఆ శాభావం వ్యక్తం చేశారు. ప్రజల బాధలు అర్థం చేసుకుని వెంటనే సమ్మె విరమించి విధుల్లో చేరాలని కోరారు.

## బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 23, (ప్రజా జ్యోతి) వెనుకబడిన తరగతుల బాలి కలకు నాణ్యమైన విద్యను అందించి, వారిని ఉన్నత శిఖ రాలకు చేర్చడమే ప్రభుత్వ ల క్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం 99 రోజుల 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' సంక్షేమ వారోత్సవా లలో భాగంగా, తాంసి మండ లం బండల్ నాగాపూర్ గ్రా మంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ నివాస పా ఠశాల/జూనియర్ కళాశాల (బాలికలు)లో పేరెంట్స్ టీచ ర్స్ సమావేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాలికలకు నాణ్యమైన విద్యను అందించి, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడ మే ప్రభుత్వ లక్ష్యమని, వారికి అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు. కార్పొరే ట్ స్థాయి విద్యతో పాటు ఉచిత వసతి, పౌష్టికాహారం అం దించడంతో పాటు అనుభవ జ్ఞులైన అధ్యాపకుల పర్యవే క్షణలో క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన జరుగు తుందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యా ర్థినులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వినియోగించు కోవాలని పేర్కొన్నారు.అనంతరం తరగతుల వారిగా పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో పాటు, పాఠశాలకు అత్యధిక హాజరు శాతం ఉన్నవి ద్యార్థినులను, వారి తల్లిదం డ్రులను కలెక్టర్ శాలువాలు కప్పి, ప్రశంసా పత్రాలను అం దజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అసు మతి, తహ సీల్దార్ లక్ష్మి, ఉపా ధ్యాయ బృందం, విద్యార్థినులు, వారి తల్లిదం డ్రులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ మాత జన్మోత్సవాల ను అధికారికంగా నిర్వహిం చేందుకు ప్రభుత్వ నిర్ణయం

**హర్షం వ్యక్తం చేసిన ఆర్య వైశ్యులు, కాంగ్రెస్ శ్రేణులు**

**కంది శ్రీనివాస రెడ్డితో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం**



ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 23, (ప్రజా జ్యోతి) వాసవీ కన్యకా పరమేశ్వరి జన్మోత్సవాలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా జరిపేందుకు నిర్ణయిస్తూ జీ వో జారీ చేయడం ఆనందంగా ఉందని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజక వర్గ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం ఆయన పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న ఉత్స వాలకు హాజరయ్యారు. ఆర్య వైశ్య సంఘ నాయకులు ఆ యనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఆ లయంలో కంది శ్రీనివాస రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అమ్మవారి జన్మోత్సవాల ను అధికారికంగా జరిపేం దుకు ప్రభుత్వ నిర్ణయం ఆర్యవైశ్యుల గౌరవాన్ని పెంచేవిధంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీ స్సులతో ఎల్లప్పుడు అందరిపై ఉండాలని వేడుకున్నారు. అనంతరం సీయం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి ఆర్యవైశ్యులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష , ఆత్మ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు ,ఆర్యవైశ్య సంఘ నాయకులు రాజేశ్వర్ లోక ప్రవీ ణ్ రెడ్డి ఆర్యవైశ్యులు తదిత రులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్, ఆర్డిఓ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీఓ నాయకులు





అదిలాబాద్ టౌన్, ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి ) అది లాబాద్ పట్టణం లో ఇటీవల పదవి బాధ్యతలు స్వీక రించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చిత్రు, ఆర్డిఓ పి. జగదీశ్వర్ రావు లను వారి వారి కార్యాలయాలలో అదిలాబాద్ జిల్లా టీఎన్జీవో యూని యన్ ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఉద్యోగుల సమస్యలపై చర్చిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి ఏ. నవీన్ కుమార్, టీఎన్జీవో కేంద్ర సభ్యులు తిరుమల రెడ్డి, జిల్లా సభ్యులు, చంద్ర మోహన్ రెడ్డి,యస్ రాజేశ్వర్, అదిప నారాయణ, రవి, అదిలాబాద్ రూరల్ తాలూకా అధ్యక్షులు అసురీ ప్రవీణ్, అర్బన్ కార్యదర్శి కె. అరుణ్ కుమార్ సభ్యులు దుర్గయ్య, సోహైల్, శ్రీనివాస్, నవీన్ కుమార్ కలీశీ, అఖిల్ వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# డాక్టర్.బి.ఆర్. అంబేడ్కర్ నేషనల్ అవార్డును అందుకున్న కాంబ్లే విజయ్ కుమార్

14 సంవత్సరాలనుండి విద్యా రంగానికి చేసిన విశిష్ట కృషికి గుర్తింపు

వందలాది విద్యార్థులకు గురు కుల బాట పట్టింపు

ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 23, (ప్రజా జ్యోతి)**డా॥ బి.ఆర్. అంబేడ్కర్ నేష నల్ అవార్డు – 2026 సంవ త్సరమునకు గాను బహుజన టీచర్స్ ఫెడరేషన్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కాంబ్లే విజ య్ కుమార్ కు కమిటివారు ప్రకటించారు. అవార్డు సెలెక్షన్ కమిటి నేషనల్ చైర్మన్, బహు జన సాహిత్య అకాడమీ (బిఎ స్ ఎ) జాతీయ అధ్యక్షులు న ల్లా రాధాకృష్ణ అవార్డు ను హై దరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అందజేశారు. ఈ సంధర్భంగా నల్లారా ధాకృష్ణ మట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి., బి.సి. మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏట ప్రజా ఉద్యమ కారులకు, సంఘసేవకులకు, రచయి తలకు, కవులకు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలియజేశారు. బహుజన సాహిత్య అడాడ మి 9వ తెలంగాణ స్టేట్ కాన్ఫ రెన్స్ సందర్భంగ ఈ అవార్డును కాంబ్లే విజయ్ కుమార్ అందుకు న్నారు.తెలంగాణలోని 31 జిల్లాల నుండి సుమారుగా 300 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారని అయన తెలియజేశారు. ఈ అవార్డ్ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ముఖ్యఅతిథి దేశాల భూపాల్ ఆర్టిఐ కమిషనర్, తెలంగాణ ప్రభుత్వం బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కో– ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు, అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ బాదే వెంకటేశం పాల్గొ న్నారు.

# గణిత భయం వీడండి

ఫస్ట్ ఇన్ మ్యాథ్‌తో నేర్చుకోండి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 23, (ప్రజా జ్యోతి)** విద్యార్థుల్లో గణితం పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి, వారిని అత్యుత్తమ సమస్యా పరిష్కర్తలుగా తీర్చిదిద్దేందుకు 'ఫస్ట్ ఇన్ మ్యాథ్' వంటి వినూత్న కార్యక్రమా లు ఎంతో దోహద పడతాయని జిల్లా కలెక్టర్ రా జర్షి షా తెలిపారు. వికసిత భారత్ లక్ష్యంగా విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్య వంతులుగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు. గు రువారం జిల్లా పరిషత్ సమా వేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, విమర్శనాత్మక ఆలోచన, తార్కిక విశ్లేషణ వంటి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచిం చారు. 1988 నుంచి అంతర్జా తీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఈ కార్యక్రమం ద్వారా గణితాన్ని సులభంగా, ఆసక్తికరంగా నేర్చుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కా ర్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఆదివాసీలను ఆకట్టుకుంటున్న విజ్ఞాన యాత్ర

అడవిని చూసిన కళ్ళతో హైదరాబాద్ ను చూసి ఆశ్చర్యపోతున్న అడవి బిడ్డలు

ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చల్వతో రెండో విడత ఆదివాసి యాత్ర




**ఖానాపూర్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి )** అనాదిగా అడవిలో పెరిగి ప్రకృతి సౌందర్యాలను ఆస్వాదిస్తూ వనమే లోకంల కుటుంబమే జ్ఞానంలా నిస్వార్థంగా అమాయక బ్రతుకును వెల్లదీస్తూ కళ్ళ కపటం లేని జీవితాలను అనుభవిస్తూ అటవీ ప్రకృతిని ఆస్వాదిస్తూ జీవనం సాగిస్తున్న ఆదివాసి అడవి బిడ్డలు నిర్మల్ జిల్లా అధికార కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖానాపూర్ గిరిజన నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జు పటేల్ చలువతో జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రకృతి సౌందర్యాలతో పాటు లోకం పోకడ తీరును చూసేందుకు ఆదివాసులకు చేసిన విజ్ఞాన యాత్ర మొదటి విడత సఫలీకృతమైంది ఇక రెండవ విడత నేటి ఉదయం 6 గంటలకు కొత్త కూడా చెక్పోస్ట్ నుండి 250 మంది ఆదివాసీలను 6 బస్సుల్లో ఎక్స్పోజర్ ప్రోగ్రాములు ఎమ్మెల్యేబొజ్జు పటేల్ ప్రారంభించడం శుభసూచికం తమ ఆదివాసి గుడాల్లో అటవీ చెరకుతో మూడు రాళ్లతో వండుకొని తిన్న ఆహారాన్ని అమృతంలా స్వీకరించిన అడవి బిడ్డలు హైదరాబాద్ బిర్యానీ తిని ఆశ్చర్య చేకతులయ్యారు ఏది ఏమైనా ప్రకృతి అడవి అందాలకు మించిన పరిస్థితి లేకున్నా మెడపై మేడలు కట్టి నక్షత్ర వెలుగులు విద్యుత్తో వీర జముతున్న కాంతిని చూసి అమాయ అడవి బిడ్డలు ఆశ్చర్య చెకతులై శతాబ్దాల క్రితం అడవి దాటని అమ్మలు అక్కలు ఏసీ ఎరగని చల్లని బస్సుల్లో ఆకాశంలో విహరించే విమాన తీరాలను చేరి ఉబ్బి తబ్బిబ్బైన సంఘటనలు అడవి బిడ్డల శతాబ్ద జీవితకాలంలో చరిత్రను సృష్టించాయి ఓ అడవి బిడ్డ 78 సంవత్సరాల తదుపరి అడవిని దాటి బయట ప్రపంచాన్ని చూసి అవక్కైనా సంఘటన చోటు చేసుకోవడం జరిగింది మొదటి విడత ఆదివాసులను అడవి నుంచి బయటకు తీసుకొచ్చి ఎమ్మెల్యే ప్రేరణతో జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకొని అడవి దాటని బిడ్డలను పల్లెలు పట్టణాలు వినూత్నమైన విహార యాత్రలు తలపించే విధంగా గోల్కొండ ఖిల్లా తో పాటు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని వివిధ పర్యాటక శాఖలను తిలకింపచేసి గిరిజన కన్నుల్లో లో ఆనందాన్ని కల్పించిన ఘనతను చాటుకోవడం గమనార్హం

## అత్యవసర సమయంలో గర్భిణీ స్త్రీకి అరుదైన రక్తాన్ని అందించిన ఎన్సిసి లెఫ్టినెంట్ కల్నల్ అరవింద్ కుమార్



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 23, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక రిమ్స్‌లో డెలివరీ నిమిత్తం చికిత్స తీసుకుంటు న్న ఇంద్రవెల్లి కి చెందిన గర్భిణీ స్త్రీకి ఓ నెగటివ్ రక్తం అవసరం కావడంతో భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు షేక్ షకీల్ కల్నల్ ను సంప్రదించి పరిస్థితి వివరించగా వెంటనే స్పందించి రిమ్స్ కు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కల్నల్ అరవింద్ కుమార్ మాట్లా డుతూ మనం చేసే రక్తదానం ఇతరుల ప్రాణాలు కాపాడు తుందని,ఆపద సమయంలో ప్రతి ఒక్కరూ స్వతహాగా ముందుకు వచ్చి ఏలాంటి సందేహాలు లేకుండా రక్త దానం చేయాలని, ఇప్పటివరకు తాను 50 ఏళ్ల వయసులో 20 సార్లు రక్తదానం చేశానని తెలిపారు. తాము వెళ్లి కల్నల్‌ని కలిసి గర్భిణీ స్త్రీ పరిస్థితి చె ప్పిన వెంటనే ఆయన స్పం దించిరిమ్స్ కు వచ్చి రక్తదా నం చేసిన గొప్ప మహా మనిషి అని ఆయనకు భీం ఆర్మీ జిల్లా తరపున ప్రత్యేక ధన్యవాదాలు అని భీం ఆర్మీ జిల్లా అధ్య క్షుడు షేక్ షకీల్ తెలిపారు.

## దివ్యాంగుల సంక్షేమ పథకాలు, సమర్థవంతంగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 23, (ప్రజా జ్యోతి)**దివ్యాంగుల సంక్షేమ పథకా లను సమర్థవంతంగా అమ లు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదే శించారు. గురువారం కలెక్టరే ట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి దివ్యాంగుల కమిటీ సమావేశం నిర్వహించి, అజెండా అంశాలపై ఆయన సుదీ ర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, జిల్లాలోని దివ్యాంగుల సమస్యల పరిష్కారం, వారి సంక్షేమ పథకాలను సమ ర్థవంతంగా అమలు చేయాలనీ అధికారులను ఆదేశించా రు. దివ్యాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న 4 శాతం రిజర్వేష న్లను అవుట్ సోర్సింగ్ ఉద్యో గాల్లో ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో దివ్యాంగులకు అవస రమైన పింఛన్లు, యూడి ఐడి కార్డుల జారీ ప్రక్రియను వేగ వంతం చేయాలని, అర్హులకు స్వయం ఉపాధి పథకాల కిం ద రుణాలు, దుకాణాల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దివ్యాంగులు సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో అడ్డంకులు లేని వాతావర ణాన్ని కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని దివ్యాంగులను స్వయం సహా యక సంఘాల్లో చేర్చి, వారికి సెర్ప్, మెప్మా ద్వారా ఆర్థిక చే యూతనివ్వాలని తెలిపారు. అంత్యోదయ కార్డుల జారీ, బస్సు, రైలు ప్రయాణ రాయి తీలు, ఉపాధి హామీ పథకం పనుల్లోది వ్యాంగులకు కల్పిం చాల్సిన సౌకర్యాలపై దిశాని ర్దేశం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, మునిసిపల్ క మీషనర్ రాజు, జిల్లా ఎస్సీ అభిల్ మహాజన్, సంక్షేమ అభివృద్ధి అధికారి సునీత, ఈడి మనోహర్, డి ఏం డబ్లు ఓ కలీం, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రా థోడ్, డిసిఎస్ఓ నందిని, మెప్మా డిఎంసి శ్రీనివాస్, లైన్ డి పార్ట్‌మెంట్ అధికారులు, కమిటీ సభ్యులు, తదితరులు పా ల్గొన్నారు.